


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 105 | బుధవారం 15 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీని తిప్పికొట్టాలి



## బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా



కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక

నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నసమ్రాట్

2లో

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

2లో



## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు



2లో

దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి

2లో



2లో

## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా

# అమరావతి

**తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం**

**భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు**

రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ



### ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర ప్రారంభించిన మంత్రి లోకేశ్

2లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో

## నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

### స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి

నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో



2లో

## లౌకిక రాజ్యాంగానికి ముప్పు

ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి

అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి

2లో



# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి



### ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి.

త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు. ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ**

**రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి**

**2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు**

**ఇది పార్టీలకు అతీతమైన, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని వెల్లడి**

**ప్రధాని మోదీ సంకల్పాన్ని సమష్టిగా బలపరుద్దామని చంద్రబాబు విజ్ఞప్తి**

2లో

## జువ్వలదిన్నెపై వైసీపీ

# నీచ రాజకీయం



షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి

2లో

ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

**వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు**

**10 మంది కార్మికులు మృత్యువాత**

2లో

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు.

## నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు

యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి

2లో

## అమెరికా-ఇరాన్ సంక్షోభం...

ఇరాన్ పోర్టులను దిగ్బంధించిన అమెరికా సైన్యం

ప్రపంచ మార్కెట్‌కు రోజుకు 20 లక్షల బ్యారెళ్ల చమురుకు కోత

భారత్ ఎల్‌పీజీ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం

ప్రత్యామ్నాయ మార్గాల్లో సౌదీ అరేబియా చమురు ఎగుమతులు



2లో

## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి÷ చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ప్రక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

## లౌకిక రాజ్యాంగానికి ముప్పు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం

ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంద్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.

### సౌరశక్తితో విద్యుత్ ఆదా

సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్కరించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ప్రక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం పట్టించుకోలేదని ఆరోపించారు. 15వ తేదీన ఏం చెప్పడానికి జగన్ జువ్వలదిన్నె వస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి వాడరేవు వరకు తీరంలో ఏ నిర్మాణం చేపట్టకుండా తండ్రి అధికారంతో జీఓ తెచ్చానని చెబుతారా అంటూ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## అమెరికా-ఇరాన్ సంక్షోభం...

అంతర్జాతీయంగా చమురు మార్కెట్‌లో తీవ్ర సంక్షోభం నెలకొంది. అమెరికా సైన్యం ఇరాన్‌కు చెందిన ఓడరేవులను దిగ్బంధించడంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ చర్యతో ఇరాన్ నుంచి రోజుకు సుమారు 20 లక్షల బ్యారెళ్ల చమురు ఎగుమతులు నిలిచిపోనున్నాయని, ఫలితంగా ప్రపంచ మార్కెట్‌లో సరఫరా తగ్గి పెట్రోలియం ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ నోమురా వెల్లడించిన వివరాల ప్రకారం అమెరికా చర్యల ప్రభావం భారత్‌పైనా తీవ్రంగా పడనుంది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని పూర్తిగా దిగ్బంధిస్తే, భారత్‌కు వచ్చే ఎల్‌పీజీ సరఫరాకు అంతరాయం కలగవచ్చు. గత నెలలోనే భారత్‌కు చెందిన ఎనిమిది ఎల్‌పీజీ ట్యాంకర్లు ఈ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించాయని నోమురా విశ్లేషకుడు బినీత్ బంకా తెలిపారు. మరోవైపు హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు ఏ నౌక కూడా ఇరాన్‌కు రుసుము (టోల్) చెల్లించరాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.

విఫలమైన శాంతి చర్చలు.. 107 డాలర్లకు చేరిన బ్రెంట్ క్రూడ్‌ఈ సంక్షోభ నివారణకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. దీంతో సోమవారం బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 107 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరింది. అయితే, మళ్లీ చర్చలు జరగవచ్చన్న ఆశలతో మంగళవారం నాడు క్రూడ్ ధర 100 డాలర్ల దిగువకు చేరింది. చర్చలు విఫలమవడంతో చమురు ధరలపై యుద్ధ భయాల ప్రభావం మరింత పెరగవచ్చని నోమురా అంచనా వేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో సౌదీ అరేబియా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. హర్మూజ్ జలసంధిని తప్పించుకుని, ఎర్ర సముద్రంలోకి తెరుచుకునే తన ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్ ద్వారా చమురు రవాణా సామర్థ్యాన్ని రోజుకు 7 మిలియన్ బ్యారెళ్లకు పెంచుకుంది. దీని ద్వారా మార్చిలో 4.4 మిలియన్ బ్యారెళ్ల ఎగుమతి చేసిన సౌదీ, భవిష్యత్తులో రోజుకు 5 మిలియన్ బ్యారెళ్ల వరకు ఎగుమతి చేసే అవకాశం ఉందని నోమురా పేర్కొంది. ఆశ్చర్యకరంగా ఈ యుద్ధ వాతావరణం ఇరాన్‌కు ఆర్థికంగా లాభం చేకూర్చినట్లు తెలుస్తోంది. మార్చిలో ఇరాన్ చమురు ఆదాయాలు గతేడాదితో పోలిస్తే 36 శాతం పెరిగి 5.7 బిలియన్ డాలర్లకు చేరాయని బంకా అంచనా వేశారు. ఎగుమతులు తగ్గినా, ధరలు పెరగడంతో ఇరాన్ ఆదాయం గణనీయంగా పెరిగింది.

## వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీని తిప్పికొట్టాలి

**క్లస్టర్ ఇన్‌చార్జులతో నారా లోకేశ్ 'కాఫీ కబుర్లు'**

**పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు**

**ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని సూచన**

**నా రెడ్ బుక్ సమాజం కోసమైతే, జగన్ రాజారెడ్డి రాజ్యాంగం విధ్వంసం కోసమని విమర్శలు**

**కూటమి భాగస్వాములతో కలిసి పనిచేయాలని హితవు**

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, సిద్ధాంతపరమైన పునాదులే నాయకత్వానికి అసలైన బలమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో భాగంగా నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొని వారికి దిశానిర్దేశం చేశారు. తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్, తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటిన చంద్రబాబు బలమైన సిద్ధాంతాలతోనే విజయాలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

**ఏ ఆత్మ చెప్పిందో గానీ...!** గత వైసీపీ పాలనలో జరిగిన దమనకాండను లోకేశ్ గుర్తుచేశారు. "దేవాలయంలాంటి టీడీపీ కార్యాలయంపై, చంద్రబాబు గారి ఇంటిపై దాడులు చేశారు. అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని వెంటాడి చంపారు. డాక్టర్ సుధాకర్, కోడెల శివప్రసాద్, చిన్నారి మిస్బా మరణానికి కారణమయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం, దాడులు, హత్యలు, అవినీతితో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్, ఇప్పుడు అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వంపై విష ప్రచారానికి దిగుతున్నారు. వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే అసత్యాలను ఐక్యంగా తిప్పికొట్టాలి. నా రెడ్ బుక్ సమాజ హితం కోసమైతే, రాజారెడ్డి రాజ్యాంగంతో జగన్ సమాజాన్ని నాశనం చేయాలనుకున్నారు. ఏ ఆత్మ చెప్పిందో కానీ, 'మావిగన్' అంటూ కలవరిస్తున్నారు" అని లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

**ఆరు సిద్ధాంతాలను గ్రామస్థాయికి చేర్చాలి** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, వాటి వెనుక ఉన్న పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించడం అత్యంత కీలకమని లోకేశ్ స్పష్టం చేశారు. "కార్యకర్తల మధ్య ఐక్యత, క్రమశిక్షణ పార్టీని మరింత బలోపేతం చేస్తాయి. సిద్ధాంతాలపై ఆధారపడి ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటేనే దీర్ఘకాలిక రాజకీయ విజయాలు సాధ్యమవుతాయి. ఎన్ని పనులున్నా ముఖ్యమంత్రి గారు, నేను ప్రతి వారం పార్టీ కార్యాలయంలో గడుపుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నాం. అదేవిధంగా ప్రతి కార్యకర్త కూడా పార్టీ కోసం కొంత సమయం కేటాయించాలి. పార్టీ రూపొందించిన ఆరు ముఖ్య సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించాలి" అని ఆయన వివరించారు.

**కూటమి ధర్మాన్ని పాటిద్దాం** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉండటం వల్లే అమరావతికి చట్టబద్ధత, విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రత్యేక నిధుల సాధన వంటివి సాధ్యమవుతున్నాయని లోకేశ్ తెలిపారు. నాయకులంతా పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన, బీజేపీ నేతలతో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. "కుటుంబంలో సభ్యుల మధ్య విభేదాలు వస్తే ఎలా కూర్చుని మాట్లాడుకుంటామో, అలాగే కూటమి నేతలు కూడా ఒక కుటుంబంలా భావించి ఏవైనా సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకోవాలి" అని ఆయన హితవు పలికారు. 'మై టీడీపీ' యాప్ ద్వారా కార్యకర్తలు తమ కార్యకలాపాలను నమోదు చేయాలని, ప్రతి ఒక్కరి పనితీరును అధినేత పర్యవేక్షిస్తున్నారని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.



## బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియా లో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి:

"మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేడ్కర్





## ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక -ప్యాపిలి** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం నిర్వహించిన అంబేడ్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే తో పాటు డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి, చేతులెత్తి మొక్కి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగమే మనందరికీ శ్రీరామరక్ష అని,కులమతాలకు అతీతంగా, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేడ్కర్‌కే దక్కుతుందని కొనియాడారు. "బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడు కూడా ఉన్నత పదవులను అధిరోహించగలుగు తున్నారని ఆయన పేర్కొన్నారు. అంబేడ్కర్ చూపిన బాటలో నడిచి, విద్యావంతులై సమాజంలో గౌరవప్రదమైన స్థానాలను సంపాదించుకోవాలని యువతకు సూచించారు. బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన అంబేడ్కర్ స్ఫూర్తితో, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కోట్ల కుటుంబం ఎప్పుడూ దళిత, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దళిత సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం 6 మంది జై బీమ్ నాయకులను ఎం ఏల్ఏ సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయం వెనుక భాగంలో గతంలో అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం కొరకు10 సెంట ప్రభుత్వ స్థలం ఇచ్చిందని దాన్ని నిర్మించుటకు నిధులను మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.అదే విదంగా బస్టాండ్ ఆవరణ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యేకు మత్తు బాబా సాహెబ్ వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, తాసిల్దార్ భారతి,టిశ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్,సీమ సుధాకర్ రెడ్డి,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, మత్తు బాబా సాహెబ్, రాంమోహన్, నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, చల్లావీరా,దీపు,అక్బర్,వెంకటేష్, రమేష్,ఎస్కేవలి,మధు, డిష్ శ్రీను,ప్రతాపరెడ్డి, కోదండ,రాజారవి,కృష్ణయ్య, దామోదర్, మద్దిలేటి, ఆర్సీ మద్దిలేటి, బాల రంగన్న, మహేంద్ర, బాలకృష్ణ, రంగన్న, పరమేష్ పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య సేవలు అందిచడం మా ప్రభుత్వం ధ్యేయం





## కర్నూలు మెడికల్ కాలేజీలో ఆధునిక వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ భవనం ప్రారంభం. కర్నూలు "సూపర్ సిక్స్" లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తా.

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో**....ఆధునిక వైద్య సేవలు అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడప్రోసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా వీడిఆర్ఎల్ ల్యాబ్ భవనం ప్రారంభం సందర్భంగా పేర్కొన్నారు.మంగళవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజీలో అత్యాధునిక సదుపాయాలతో రూ 66 లక్షలు ఖర్చుతో నిర్మించిన వి.ఆర్.డి.ఎల్ (ఎ=ఙూ) ల్యాబ్ భవనం ను మంత్రి టి జి భరత్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ల్యాబ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతున్నది ఎన్డీయే ప్రభుత్వంతోనేనని పేర్కొన్నారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రి ఇప్పటికే రోగులకు అందిస్తున్న మంచి సేవల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుందని సిబ్బంది ని అభినందించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆస్పత్రిలో సి ఎస్ ఆర్ నిధులు వెచ్చించి ముఖ్యంగా రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాల ఏర్పాటు చేయనున్నట్లు, ప్రమాదకర స్థితిలో ఉన్న 21 భవనాల స్లాబ్‌లను బలపరచే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మెడికల్ కాలేజీలో 70 సెంట్ల స్థలం లో విదేశాల్లో ఉన్న డాక్టర్ ల నిధులు రూ 50 కోట్ల వ్యయంతో ఆధునిక నాలెడ్జ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యా వసతులు కల్పించడం ద్వారా వైద్య రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. కర్నూలు సూపర్ సిక్స్ లో భాగంగా ఒకటి అయిన ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని మంత్రి భరత్ గుప్తా స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

**కర్నూలు ఆసుపత్రిని రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం - కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**

ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... కర్నూలు జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక ఓపీ సేవలు అందిస్తున్న ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రిగా గుర్తింపు పొందిందన్నారు. రోజు వారీగా వేలాది మంది రోగులు ఈ ఆసుపత్రిని ఆశ్రయించడం ద్వారా ఇక్కడి వైద్య సేవల ప్రాముఖ్యత స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల ఎంపీతో జరిగిన చర్చలో, కర్నూలు ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక రోగులు వచ్చే ప్రధాన ఆసుపత్రిగా అభివర్ణించారని, ఇక్కడి వైద్యులు మరియు సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, మంత్రి సహకారంతో భూమి పూజ చేసిన ఆరు నెలలలోనే వి.ఆర్.డి.ఎల్ (ఎ=ఙూ) ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషకరమని తెలిపారు. ఇది వైద్య సేవల నాణ్యతను మరింత పెంచుతుందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆసుపత్రి అభివృద్ధి పనులు నిర్లక్ష్యం పాలయ్యాయని, ప్రారంభించిన పనులు నిర్ణీత గడువులో పూర్తికాలేదని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి టి.జీ భరత్ గుప్తా నాయకత్వంలో మరియు ఎంపీగా తాను పలుమార్లు ఆసుపత్రిని సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేశామని తెలిపారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.1.50 కోట్లతో వెంటిలేటర్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం ఎం పి నిధుల తో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కేవలం కర్నూలు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. గతంలో నిలిచిపోయిన క్యాన్సర్ యూనిట్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎంఐడిసి అధికారులకు సూచించారు. కర్నూలు మెడికల్ కాలేజ్ సమీపంలో సంవత్సరాలుగా ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌ను మంత్రి సహకారంతో తొలగించడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడగలిగామని తెలిపారు. అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని, ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కర్నూలు జనరల్ ఆసుపత్రి అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ , ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రిగారి హస్తాలతో భూమి పూజ జరుపుకున్న తరువాత భవనం నిర్మాణం వారి సహాయంతో త్వరగా పూర్తి అయ్యి ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామని తెలియజేశారు.

ల్యాబ్ ఇన్చార్జ్ డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ భవనాన్ని పూర్తిగా స్టెరైజ్ చేసి భారీ లాబ్ పరికరాలను ఇందులోకి తీసుకొని వచ్చి మూడు నెలల్లోగా అన్ని సమకూర్చుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ ,జి జి హెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి , డాక్టర్ హరి చరణ్,వి డి ఆర్ ఎల్ ల్యాబ్ ఇంచార్జి డాక్టర్ రేణుకా దేవి, హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్,రీజినల్ ఐ హాస్పిటల్ సూపర్డెంట్ సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ యూనిట్ డాక్టర్ ప్రకాష్, న్యూమరాలజీ వైస్ ప్రిన్సిపల్ శ్రీరాములు, ఏపీఎంఐడిసి ఇంజనీర్లు ఇందిర,చిరంజీవులు, జయరాం రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## అంబేద్కర్ స్ఫూర్తిగా రక్తదానాన్ని నిర్వహించిన కెవిపిఎస్ నాయకులు

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 13** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకొని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆదోని మండలం సంతే కుడ్లూరు గ్రామంలో కెవిపిఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 16 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. అంతకుముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి బి తిక్కప్ప అధ్యక్షతన జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని, జయంతి సభను ఉద్దేశించి కెవిపిఎస్ నాయకులు న్యాయవాది సాయి కుమార్, కెవిపిఎస్ నాయకులు రామాంజనేయులు,+. పరమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకెంతకాలం దళితులను అంటరాని వాళ్ళుగా చూస్తారని వారు విమర్శించారు. మా రక్తానికి అంటూ లేదంటూ అంబేద్కర్ స్ఫూర్తితో ఆపదలో మనుషులకు అవసరమైన రక్తాన్ని దానం చేసే స్పృహను కల్పించే విధంగా రక్తదాన కార్యక్రమాన్ని కెవిపియస్ నిర్వహిస్తోందన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహిస్తారని, అయితే అంబేద్కర్ ఆశించిన సమాజ నిర్మాణానికి మాత్రం ముందుకు రావడం లేదన్నారు. అసమానతలు లేని, ఆత్మగౌరవంగా బతకగలిగే కులరహిత సమాజం ఉండాలని బాబాసాహెబ్ కోరుకున్నారన్నారు. కుల రహిత సమాజం పక్కనపెడితే నేటికీ కుల అంతరాలు మరింత జటిలంగానే కొనసాగుతున్నాయన్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవివక్షత అంటరానితనం జడలు విప్పిన పాములా బుస కొడుతూనే ఉందన్నారు. అధికారులు పాలక ప్రభుత్వాలు ప్రత్యేక బాధ్యత తీసుకొని అంటరా నితనం నిర్మూలన కోసం కృషి చేయాలని



అదే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు పునరుంకితమై సమ సమాజ నిర్మాణం కోసం కలిసి వచ్చే శక్తులను అంతా కలుపుకొని ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రాము,ఈరన్న,సిద్ధప్ప,రాజుకుమార్, వీరేశ్, ఉరుకుందా, అమరేశ్,కిషోర్, లక్ష్మి కాంత్,ఏమంతు,చంద్ర, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మనీయమైనవి.

### ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ,

**నందికొట్కూరు ఏప్రిల్ 14( నంది పత్రిక )** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు, మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించి, రాజ్యాంగంలో ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వపు హక్కులు అందించిన సేవలు చిరస్మనీయమైనవని, స్వాతంత్ర ఉద్యమ వీరుడు గా, తొలి న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ శిల్పిగా అసమానతలు లేని



సమాజం కోసం, ఆయన జీవితాంతం కృషి న మహనీయులు గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ కొనియాడారు. మంగళవారం పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, అడ్డాకుల ప్రసాద్, రామకృష్ణ,టిడిపి నాయకులు, నిమ్మకాయల మోహన్, మల్యాల మాజీ ఎంపీటీసీ నాగరాజు, కళాకర్, కాటేపోగు నాగ సురేష్, బుల్లెద్దుల రాజన్న, నిమ్మకాయల రాజు, అయ్యా రాజు, వంశి , డివిఎంసి నెంబర్ లింగాల స్వాములు ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాదనకు కృషిచేద్దాం

### తెలుగుదేశంపార్టీ శ్రేణులకు కృష్ణమ్మ పిలువు

**కర్నూలు నంది పత్రిక....** భారత రాజ్యాంగ నిర్మాణ డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె అది కృష్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశంపార్టీ పార్టీ కార్యాలయం, కర్నూలు నందు పార్టీ ప్రధానకార్యదర్శి నాగరాజుయాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డా., సంజీవ్ కుమార్, అకెపోగు ప్రభాకర్, విక్రమ్ సింగ్,



వై.నాగేశ్వరరావుయాదవ్, కె.వి. సుబ్బారెడ్డి, వహీదాహుసేన్, తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘణంగా నిర్వహించుకోవడం జరిగినది. నాయకులు ముందుగా డా., బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగినది.అనంతరం పార్టీ నాయకులు కృష్ణమ్మ, నాయకులు మాట్లాడుతూ డా., బి.ఆర్. అంబేద్కర్గారు మంచి విధ్యావేత్త, మహామేదావి, దార్శనికుడు, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని, గోప్ప ప్రజాస్వామ్యాన్ని అందించిన జాతిరత్నం అన్నారు. అనాటి సమాజంలో కొనసాగుతున్న కుల వివక్ష, అస్పృశ్యత, మూడ విశ్వాసాలకు వ్యతికరేకంగా పోరాడి బడుగు, బలహీన వర్గాల కోసం ప్రత్యేకంగా రాజ్యాగంలో కొన్ని రచనలు చేసి వారి ఉన్నతికై కృషిచేశారనీ, అందువల్లనే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ.శే.. నందమూరి తారక రామారావు తాను పార్టీ స్థాపించేందుకు మార్గదర్శకులు అంబేద్కర్, జ్యోతిరావుపూలే వంటి వారే స్ఫూర్తి అంటూ వారి ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశంపార్టీలో యస్.సి., యస్.టి, బి.సి. మైనార్టీ వర్గాల వారికి సముచిత స్థానం కల్పించి ప్రోత్సాహించారనీ, యన్.టి రామారావు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్గా ఉన్న సమయంలో ఆనాటి కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అంబేద్కర్ కు భారతరత్న ప్రకటింపచేశారు. అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్లో నెలకొల్పేందుకు కృషిచేశారు. వారి తర్వాత నారా చంద్రబాబునాయుడు అంబేద్కర్ ఆశయాలకోసం కృషిచేశారు. కె.ఆర్. నారాయణన్ ని రాష్ట్రపతి చేయడంలోను, గంటి మోహనచంద్రబాలయోగి గారిని లోక్సభ స్పీకర్, ప్రతిభాభారతి ని శాసనసభస్పీకర్ గా నియమించడం, యస్.సి. యస్.టి కమీషన్ చైర్మన్ గా బసవ పున్నయ్య యస్.సి.యస్.టిల కోసం చేసిన 42 సూచనలను ఆమోదించడం, అంబేద్కర్ విదేశీ విధ్యను ప్రోత్సాహించడం వంటి అనేక కార్యక్రమాలను చంద్రబాబునాయుడు చేయడం జరిగింది.2019-2024 మధ్యకాలంలో రాష్ట్రంలో కొనసాగిన జగన్ ఆరాచకపాలనతో అంభేద్కర్ రాజ్యాంగాన్ని తుడిచిపెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారనీ, వారి పాలనతో విసిగివేసారిన ప్రజల కోసం రాష్ట్రంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా జగన్ వారిని ఎన్నో ఇబ్బందులకు గురిచేయగా, లోకేష్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని చేతబూని పాదయాత్రను విజయవంతం చేసుకొని రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఎదిరించి నిలిచి గెలిచారనీ, అందువల్ల నేటి యువతరం మొత్తం కూడా డా., అంభేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకుంటు వారి ఆశయసాదనలో ప్రతిఒక్కరు ముందుండాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.వి. పద్మలతారెడ్డి, అక్షయకుమారి, వెంకట్రాముడు, కె. నాగేంద్ర, పి. రవికుమార్, విజయకుమార్, మన్సూర్ అలీఖాన్, సుంకన్న, పాత్రమాజ్, రామంజనేయులు, లక్ష్మీనారాయణ, సోమిశెట్టి నవీన్, రాజశేఖరరెడ్డి ఎల్లప్ప, నర్సింహులు, పి.హనుమంతరావు చౌదరి, డా. ప్రవీణ్, బేత కృష్ణుడు, మల్లెల పుల్లారెడ్డి యం బాలవెంకటేశ్వరరెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, కుంపటి కృష్ణ, మొదలగు వారితోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక -డోన్** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను డోన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ..



దేశంలో సమానత్వం, న్యాయం సామాజిక విలువల స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు ఆయనేనని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించి, భావి తరాలకు మార్గదర్శకుడిగా నిలిచారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. అంబేద్కర్ ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుని బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ నాయకులు పాల్గొన్నారు.

# "రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఅర్. అంబేద్కర్ గారి 135వ జయంతి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** ఉత్సవాలను ఇంచార్జ్ డియం హెచ్. ఓ డాక్టర్ ఉమాదేవి మేడమ్ చిఫ్ గెస్టు గా మరియు యస్సి ఉద్యోగా సంఘం జనరల్ సెక్రెటరీ డిస్ట్రిక్ట్ మాస్ మీడియా అఫిసర్ ప్రకాష్ రాజు అద్వర్యం లో ఘనంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రాంగణంలో కర్నూల్



నందు నిర్వహించడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అశయాలను అయన లక్ష్యాలను చేరుకోనుటకు అందరు కూడా తమవంతు పాటుపడాలని సమ సమాజ స్తాపనలో అన్ని జాతులవారు నిమగ్నం కావాలని పిపునివ్వడం జరిగింది. ఈ కార్వక్రమంలో వైద్యారోగ్యశాఖ యస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాద్యాక్షులు ఏసెపు, కరుణానిధి మహిళా ఉద్యోగసంఘ నాయకురాలు రోజప్రసన్న నాగరాజు , మరియు వివిద ఉద్యోగ సంఘాలు, తెలుగునాడు రాష్ట్ర అద్యక్షులు గౌరవ మచ్చా నాగరాజు జిల్లా అద్యక్షులు మాదవరాజుకార్యనిర్వాహక అద్యక్షులు చిన్నరాముడు జనరల్ సెక్రటరీ కె. మద్దిలేటి మరియు హంస సిటీ ప్రసిడెంట్ గోయిందుస్వామి వేంకటస్వామి రమేష్ తదితరులు డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతోత్సవలలో పాల్గోనడం జరిగింది.

# మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి

**యూజిసి సమానత్వ ప్రోత్సాహక నిబంధనలను అమలు చేయాలి**

**కామ్రేడ్ జార్జిరెడ్డి 54వ వర్ధంతి**

**రాయలసీమ యూనివర్సిటీ ముఖద్వారం ముందు పీ డీ ఎస్ యూ జెండా ఆవిష్కరణ**

**పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్**




కర్నూలు నంది పత్రిక..... మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, రాష్ట్ర నాయకులు రమణ కుమార్ పిలుపునిచ్చారు.కర్నూల్ పట్టణంలో రాయలసీమ విశ్వవిద్యాలయం ముందు జార్జిరెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం పీ డీ ఎస్ యూ జెండాను రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు యూనివర్సిటీ నాయకులు సుధాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా విచ్చేసిన పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, రాష్ట్ర నాయకులు రమణ కుమార్ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచి అని అన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మతోన్మాద మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి 12 ఏళ్లుగా దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నా రని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. యూజిసి సమానత్వ ప్రోత్సాహక నిబంధనలను అమలు చేయాలనీ పిలుపునిచ్చారు. రోహిత్ వేముల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తకే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీల అమలు చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల అభివృద్ధి కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిం చాలని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబ ర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు వెంకటస్వామి, సుధాకర్, రాజేష్, వీరేష్, దేవా, తోపిక్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా కోసం 150 వ రోజు నిరాహార దీక్ష

నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 13 ఆదోని జిల్లా కోసం ఆదోని జిల్లా జేఏసీ నాయకులు దాదాపు 150 రోజులు నుండి ఆదోని జిల్లా కోసం నిరాహార దీక్ష చేస్తున్నారు ఆదోని జిల్లా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 150వ రోజు సర్వమత బహిరంగ సభ మంగళవారం నిర్వహించారు దళిత సంఘాల నాయకులు నిరాహార దీక్ష చేపట్టి తమ డిమాండ్లను వినిపించారు కళాకారుల బృందం పాటలు పాడారు ఆదోని జిల్లా ఏర్పాటు చేస్తే కర్నూలు పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు

## భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతి



కర్నూలు నంది పత్రిక..... భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్గారి 135 జయంతి సందర్భంగా మా ఉలిందకొండ గ్రామ సచివాలయం నందు నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం జరిగినది, మరియు ఉలిందకొండ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా కల్లూరు ఎంపీడీవో నాగ శేషచల రెడ్డి మంగళవారం గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా మొదటిసారిగా వచ్చిన సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ మరియు యుద్ధం శ్రీకాంత్ & జుఎ= టీమ్ సార్ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది, అలాగే మా గ్రామంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి గురించి ఇవి రమణ స్పెషల్ ఆఫీసర్ సారు కి తెలియజేయడం జరిగినది మరియు ఇప్పటి నుండి గ్రామ అభివృద్ధి కోసం ఎలా ముందుకు వెళ్లాలో గ్రామసభలో చర్చించడం జరిగినది, ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం ఎంపీడీవో , టిడిపి నాయకులు ఇవిరమణ సింగిల్ విండో చైర్మన్, ఉలిందకొండ పెరుగు సత్యమ్మ అక్కగ్రామ అధ్యక్షురాలు, బోయ వెంకటేశ్వర్లు మరియు టీడీపీ గ్రామ యూనిట్ ఇన్చార్జిలు యుద్ధం శ్రీకాంత్, గొల్ల విక్రమ్ మరియు బూత్ ఇన్చార్జిలు చాకలి నారాయణ,గొల్ల మహేంద్ర, బట్టు అశోక్, పింజారి మౌలాలి మరియు గ్రామ సెక్రటరీ చెన్నయ్య సార్ & సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి.



బేతంచెర్ల ఏప్రిల్ 14 ( నందిపత్రిక ). అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని, సమానత్వం కోసం పోరాడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా, మంగళవారం బేతంచెర్ల పట్టణంలో గవర్నమెంట్ ఆసుపత్రి దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు, బెడ్లు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమం లో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి,జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, వివిధ కమిటీల ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రెటరీ, సెక్రెటరీ, సభ్యులు మండల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ఘన నివాళులు అర్పించిన ... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

కర్నూలు నంది పత్రిక....భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేశారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.ప్రతి ఒక్కరూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని కర్నూలు ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు సీఐలు మధుసుధన్ రావు, మన్సురుద్దీన్, నాగరాజారావు, మారుతి శంకర్ పాల్గొన్నారు.



## గంజాయి వినియోగాన్ని అరికట్టడం పై ప్రత్యేక దృష్టి సారించిన కర్నూలు పోలీసులు మరియు ఈగల్ సిబ్బంది.

**ఇద్దరు యువకులను తమిళనాడులోని కాట్పాడి వద్ద ఉన్న న్యూ లైఫ్ కేర్ డీ-అడిక్షన్ సెంటర్ కు తరలింపు.**

**డ్రగ్స్‌కు బానిసైనట్లు ఎవరైనా కనిపించినట్లయితే డయల్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలి.**



కర్నూలు నంది పత్రిక బ్యూరో.... డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వినియోగాన్ని అరికట్టే దిశగా గట్టి చర్యలు చేపట్టారు. గంజాయి సేవిస్తూ బానిసలైన ఇద్దరు యువకులను కర్నూలు, కల్లూరు మండలంలోని కస్తూరినగర్ , వినాయక్ ఘాట్ దగ్గర ఉన్న సెంట్రల్ ప్లాజా వద్ద ఈగల్ సిబ్బంది గుర్తించారు. కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ ఆధ్వర్యంలో, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, హెచ్‌సీ ఎలీసా సంయుక్తంగా స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు వచ్చిన సమాచారం పై వెంటనే స్పందించిన పోలీసులు, యువకుల ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారి తల్లిదండ్రుల అనుమతి మరియు సహకారంతో శిక్షాత్మక చర్యల కంటే సరిదిద్దే దిశగా ముందడుగు వేసి, వారిని తమిళనాడులోని కాట్పాడి వద్ద ఉన్న న్యూ లైఫ్ కేర్ డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించారు.ఈ సందర్భంగా సీఐ విక్రమ సింహ మాట్లాడుతూ...యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం పోలీసుల ముఖ్య బాధ్యత అని తెలిపారు.గంజాయి వంటి డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, ఒకసారి చీణూరా చట్టంలో కేసు నమోదైతే ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గంజాయి పీల్చినా, పెంచినా, పంపిణీ చేసినా కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లలు ఒంటరిగా ఉండటం, ఇంటికి ఆలస్యంగా రావడం, కళ్లలో ఎర్రదనం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు అప్రమత్తంగా ఉండి, వారితో సమయం గడపాలని, సానుభూతితో మాట్లాడాలని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే కుటుంబాలకు తీవ్ర నష్టం కలగవచ్చని హెచ్చరించారు.డ్రగ్స్‌కు బానిసైన వారు ఎవరైనా కనిపించినట్లయితే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మత్తు మాదక ద్రవ్యాల వినియోగం నుండి యువతను దూరంగా ఉంచి, మంచి మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కలిసికట్టుగా కర్నూలు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని కర్నూలు ప్రజలను కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా కోరారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మనీయం రూరల్ సీఐ బివి రమణ




ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 14 నంది పత్రిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని రూరల్ స్టేషన్లో రూరల్ సిఐ బి.వి. రమణ రూరల్ ఎస్సై వరప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ బి.వి. రమణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపారమైన సేవలు అందించారని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఒక అరుదైన మాణిక్యం :

**టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ.**




శిరివెళ్ల (నంది పత్రిక) :- సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రివర్యులు బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తి చైతన్యం క్రమశిక్షణ యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శనీయం

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**



కర్నూలు నంది పత్రిక బ్యూరో... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయమని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈ గిరిరాజ్, ఇంచార్జ్ ఆర్వో మంజూర్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**అంబేద్కర్ స్పూర్తిగా రక్తదానాన్ని నిర్వహించిన కెవిపిఎస్ నాయకులు**



నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 13 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకొని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆదోని మండలం సంతే కుడ్లూరు గ్రామంలో కెవిపిఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 16 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. అంతకుముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి బి తిక్కప్ప అధ్యక్షతన జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని, జయంతి సభను ఉద్దేశించి కెవిపిఎస్ నాయకులు న్యాయవాది సాయి కుమార్, కెవిపిఎస్ నాయకులు రామాంజనేయులు,+. పరమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకెంతకాలం దళితులను అంటరాని వాళ్ళుగా చూస్తారని వారు విమర్శించారు. మా రక్తానికి అంటూ లేదంటూ అంబేద్కర్ స్పూర్తితో ఆపదలో మనుషులకు అవసరమైన రక్తాన్ని దానం చేసే స్పృహను కల్పించే విధంగా రక్తదాన కార్యక్రమాన్ని కెవిపియస్ నిర్వహిస్తోందన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహిస్తారని, అయితే అంబేద్కర్ ఆశించిన సమాజ నిర్మాణానికి మాత్రం ముందుకు రావడం లేదన్నారు. అసమానతలు లేని, ఆత్మగౌరవంగా బతకగలిగే కులరహిత సమాజం ఉండాలని బాబాసాహెబ్ కోరుకున్నారన్నారు. కుల రహిత సమాజం పక్కనపెడితే నేటికీ కుల అంతరాలు మరింత జటిలంగానే కొనసాగుతున్నాయన్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవివక్షత అంటరానితనం జడలు విప్పిన పాములా బుస కొడుతూనే ఉందన్నారు. అధికారులు పాలక ప్రభుత్వాలు ప్రత్యేక బాధ్యత తీసుకొని అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేయాలని అదే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు పునరుంకితమై సమ సమాజ నిర్మాణం కోసం కలిసి వచ్చే శక్తులను అంతా కలుపుకొని ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రాము,ఈ రన్న,సిద్ధప్ప,రాజుకుమార్, వీరేశ్, ఉరుకుందా, అమరేశ్,కిషోర్, లక్ష్మి కాంత్,ఏమంతు,చంద్ర, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తలసేమియాతో పోరాడుతున్న చిన్నారికి 'ద్రోణాచలం సేవా సమితి' అండ

**లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన సి.ఐ. ఇంతియాజ్ బాషా**



నందిపత్రిక –డోన్ మానవత్వమే మతం అని నమ్మే ద్రోణాచలం సేవా సమితి మరోసారి తన ఉదారతను చాటుకుంది. తలసేమియా వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న డోన్ కొండపేటకు చెందిన చిన్నారి రఘువరన్ వైద్య ఖర్చుల నిమిత్తం సమితి సభ్యులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డోన్ టౌన్ సి.ఐ. ఇంతియాజ్ బాషా చేతుల మీదుగా బాధితుడి కుటుంబ సభ్యులకు ఈ చెక్కును అందజేశారు. కొండపేటకు చెందిన రామకృష్ణ అనే కూలీ కుమారుడు రఘువరన్ గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఈ చిన్నారికి ఆపరేషన్ నిమిత్తం సుమారు 34 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు ధ్రువీకరించారు. నిరుపేద కుటుంబం కావడంతో, రామకృష్ణ తనకున్న ఒక్కగానొక్క ఇంటిని అమ్మి చికిత్స కోసం ప్రయత్నించినప్పటికీ, భారీ ఖర్చు కావడంతో ద్రోణాచలం సేవా సమితిని ఆశ్రయించారు.గతంలో పునర్విక వైద్య సహాయం కోసం దాతలు అందించిన నిధుల్లో మిగిలి ఉన్న లక్ష రూపాయలను, దాతల సూచన మేరకు రఘువరన్ ఆపరేషన్ కోసం కేటాయించాలని సమితి నిర్ణయించింది. ఈ మేరకు సి.ఐ. ఇంతియాజ్ బాషా ద్వారా చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సి.ఐ. ఇంతియాజ్ బాషా మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ద్రోణాచలం సేవా సమితి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. చిన్నారి రఘువరన్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ. శరత్ కుమార్ రెడ్డి, ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా, తాహేర్ బాషా, రమణ మాస్టర్, షబ్బీర్, ఫోటోగ్రాఫర్ బాబా, సుధాకర్, దాదాహుసేన్, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

**జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు**

కర్నూలు నంది పత్రిక బ్యూరో.... ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాల సముదాయంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ వారి చిత్రపటానికి పూలమాలవేసి టెంకాయ కొట్టి హృదయపూర్వక నమః సుమాంజలులు తెలియజేయడం జరిగింది.అనంతరం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి,ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు చంద్రహాస్ మరియు రాజేంద్రప్రసాద్ ఎస్ఐలు దుర్గా నవీన్ బాబు, ఇంద్ర కిరణ్ తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి డిపిఈఓ ఎం సుధీర్ బాబు మరియు ఏ ఈ ఎస్ రామకృష్ణారెడ్డి సిఐ చంద్రహాస్ లు పాత బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి పుష్పాంజలులు సమర్పించడం జరిగినది. అనంతరం జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగినది.



# ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



**భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**

**జిల్లాలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా**

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో**...ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు.మంగళవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్ లో భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ అందించిన శక్తివంతమైన రాజ్యాంగం వల్లే దేశం అత్యున్నత స్థాయిలో, ఎలాంటి సమస్యలు లేకుండా ఉన్నామన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇవ్వడంలో, సమాన హక్కులు ఇవ్వడంలో, చట్టం ముందు అందరూ సమానమే అనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆ కాలంలోనే కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి పెద్ద విశ్వవిద్యాలయాల్లో చదివి వచ్చారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు.. అందరికీ సమాన హక్కులు, రాజ్యాంగ ఫలాలు దక్కాలని కృషి చేశారన్నారు. ఆయన పాటించిన సిద్ధాంతాలను మనం అనుసరించాలని, అప్పుడే మనకు గుర్తింపు, ప్రజల్లో సానుకూలత ఉంటుందన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే కర్నూలులోని ఓర్వకల్లులో పరిశ్రమల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, దీనివల్ల చదువుకున్న యువతకు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు మేము మౌర్య ఇన్ లోని పర్నియా ఫంక్షన్ హాల్లో జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ఈ పవిత్రమైన రోజున ఉద్యోగాలు పొందితే అది వారి జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కృషి చేస్తోందన్నారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి ఈ రోజు ఒక ఎంపీ హోదాలో ఈ స్టేజీ మీద కూర్చుని మాట్లాడుతున్నానంటే, అది కేవలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం యొక్క గొప్పతనమే అన్నారు. ఆనాడు సమాజంలో ఉన్న కుల వివక్ష, అంటరానితనం వంటి అనేక అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారన్నారు. ప్రతి మనిషి పుట్టుకతో పేదవాడు కాదని, పుట్టిన తర్వాత సమాజంలో ప్రతి ఒక్కరూ సమానంగా ఉండాలనే సంకల్పంతో ఆయన రాజ్యాంగాన్ని రచించారన్నారు. ప్రపంచ దేశాలన్నింటినీ చుట్టి, ఒక టీమ్‌గా ఏర్పడి, దానికి ఆయన అధ్యక్షత వహించి, ప్రపంచంలో మరే దేశానికి లేని విధంగా అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన కృషి ఫలితంగానే, ఈ రోజు మనలాంటి సామాన్యులు కూడా చట్టసభల్లో, రాజ్యాధికారంలో భాగస్వాములవుతున్నామన్నారు. మనం ఈ రోజు లోక్‌సభలో అడుగు పెట్టామంటే అది కేవలం అంబేద్కర్ చొరవ వల్లనే అని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆ రోజు రాజ్యాంగాన్ని రచించిన తర్వాత, బీసీలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు మరియు ప్రతి ఒక్క వర్గం వారికి న్యాయం జరిగే విధంగా ఆయన ప్రతి అంశాన్ని అందులో పొందుపరిచారన్నారు. అంబేద్కర్ ఆశయాలను పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందన్నారు. రేపు లేదా ఎల్లుండి, లోక్‌సభలోకి మహిళా బిల్లు రాబోతోందన్నారు. 33% రిజర్వేషన్లతో లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారని, ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. రాజ్యాంగ సవరణల ద్వారా మన భవిష్యత్తును నిర్ణయించుకునే దిశగా, రాజ్యాంగ పీఠిక మీద మనం నడుస్తున్నాం అన్నారు. కాబట్టి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాల మేరకు మనమందరం నవసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాను అన్నారు. కుల వివక్షను పారద్రోలి, బీసీలకు పెద్దపీట వేశారు కాబట్టి, మనమందరం అంబేద్కర్ గారి గొప్పతనాన్ని చాటిచెబుతూ, రాజకీయ చైతన్యం దిశగా అడుగులు వేయాలని కోరుకుంటున్నాను అన్నారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం డా. బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి అపారమన్నారు. అంబేద్కర్ జన్మించిన కాలంలో తీవ్రమైన అంటరానితనం, కుల వివక్షత నెలకొని ఉండేదన్నారు. ఆ కాలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు అగ్రకులాల వారిని తాకినా వారు వెళ్లి స్నానం చేసే పరిస్థితులు ఉండేవని, తాగునీరు కూడా అందుబాటులో లేకుండా తీవ్ర అన్యాయం జరిగేదన్నారు. గ్రామాల్లోని బావుల్లో నీరు తాగడానికి కూడా అనుమతి లేకపోయేదని, అలాంటి ప్రయత్నం చేసిన వారిపై తీవ్రమైన శిక్షలు విధించబడేవని గుర్తు చేశారు. అలాగే కర్ణాటక, కేరళ వంటి ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ మహిళలు పై వస్త్రం ధరించకూడదనే అమానుష నియమాలు అమల్లో ఉండేవని, ఆ కాలం ఎంత దారుణంగా ఉండేదో జాయింట్ కలెక్టర్ వివరించారు. అంబేద్కర్ ఎంతో ప్రతిభావంతుడైన విద్యార్థి అయినప్పటికీ, ఆయనను తరగతి గది బయట కూర్చోబెట్టి చదివించేవారన్నారు. ఈ విధమైన అన్యాయ పరిస్థితుల మధ్య కూడా అంబేద్కర్ గారు విద్యను ఆయుధంగా తీసుకుని ముందుకు సాగి, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక



పాత్ర పోషించారన్నారు. దేశానికి సమానత్వం, హక్కులు, న్యాయం కల్పించే గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. అదే విధంగా, భారత రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో కూడా ఆయన ఆలోచనలు, సూచనలు ముఖ్య పాత్ర పోషించాయన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రోజుకు 12 గంటల పని విధానాన్ని 8 గంటలకు పరిమితం చేయడంలో, మహిళలకు ప్రసూతి సెలవులు కల్పించడంలో, కార్మిక హక్కులను రక్షించడంలో అంబేద్కర్ కృషి విశేషమన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలోనే పాకిస్తాన్, శ్రీలంక, మయన్మార్ వంటి దేశాలు కూడా స్వాతంత్ర్యం పొందాయని గుర్తు చేశారు. అయితే ఆ దేశాల్లో సైనిక పాలన ఏర్పడగా, భారతదేశంలో మాత్రం రాజ్యాంగ పరిపాలన కొనసాగుతున్నదంటే, దానికి ప్రధాన కారణం అంబేద్కర్ రచించిన బలమైన రాజ్యాంగమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ మహా మేధావి అయిన అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంటరానితనం, నిరక్షరాస్యతను రూపుమాపడానికి, సమాజంలోని నిరాశ నిస్పృహలను తొలగించడానికి ఈ మహానుభావులు జన్మించారన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా అనేక అవకాశాలు లభించాయని, దీనివల్ల మనం ఒక మెట్టు పైకి ఎదగగలిగామని తెలిపారు. అంబేద్కర్ బాల్యం, చదువు మరియు ఆయన పోరాట పటిమ మనందరికీ స్పష్టంగా అర్థమవుతుందని, వారి జీవితాల నుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చదువుకొని సమాజంలో గౌరవం, గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకుంటే ఆ ఇంటికి, ఆ కుటుంబానికి వెలుగు వస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి 57% అక్షరాస్యతను, నెక్స్ట్ ఐదు సంవత్సరాలకల్లా కనీసం 70 నుంచి 80% అక్షరాస్యతను తీసుకువద్దాం అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో, ప్రశంస పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఏ.పి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి (ఏూఖజఔ×ణజ) డైరెక్టర్ జి. నాగమణి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు, వివిధ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ లు, డి వి ఎం సి సభ్యులు, ఎస్సీ కుల సంఘాల నాయకులు సోమ సుందరం, అనంతరత్నం మాదిగ, రెడ్డిపోగు రాజ్ కుమార్, కాసరపు వెంకటేశ్వర్లు, డిఈ నాగరాజు, ఎస్టీ కుల సంఘాల నాయకులు కైలాష్ నాయక్, చంద్రప్ప, యోగేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహణ.

**పోటీలను ప్రారంభించిన బేతంచెర్ల సిఐ వెంకటేశ్వర రావు.**



**బేతంచెర్ల ఏప్రిల్ 14 ( నందిపత్రిక )** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా, బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామం లో ఘనంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను బేతంచెర్ల సిఐ.వెంకటేశ్వర రావు మరియు ఎస్ఐ.రమేష్ బాబు మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా ఉపకమీషనర్ & శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం కార్య నిర్వహణఅధికారిఎం. రామాంజనేయులు హాజరయ్యారు. ఈ కబడ్డీ పోటీలలో మొత్తం 25 టీమ్ లు పాల్గొన్నాయి .రసవత్తరంగా కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి.యువత అన్ని రంగాలలో రాణించాలని సిఐ, ఎస్ఐ తెలిపారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా



**వెలుగోడు, ఏప్రిల్ 14 (నంది పత్రిక):** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వెలుగోడు పట్టణంలోని ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎస్డిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు లింకన్ రాజు, శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దీన్ పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని పేర్కొన్నారు. సమాజంలో అన్యాయాలు, అసమానతలు ఇంకా పూర్తిగా తొలగిపోలేదని, ఆయన ఆశయాలను అమలు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.సామాజిక న్యాయం, సమానత్వం, సెక్యులరిజం విలువలను కాపాడటంలో యువత ముందుండాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి అంబేద్కర్ చూపిన మార్గమే సరైన దారి అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ కార్యదర్శి తౌసిఫ్, కమిటీ సభ్యులు మునీర్, ఇంతియాజ్, ఫయాజ్, సద్దాం, బ్రాంచ్ నాయకులు మస్తాన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**వెలుగోడు, ఏప్రిల్ (నంది పత్రిక):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వెలుగోడులో యూటీఎఫ్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయాలు, ఆకాంక్షలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ వెలుగోడు మండల ప్రధాన కార్యదర్శి జె.ఎం.డి. రఫీ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోని ఇతర దేశాల రాజ్యాంగాల కంటే గొప్పదని పేర్కొన్నారు. చాలా దేశాలలో రాజ్యాంగాలు ఎక్కువకాలం నిలవకపోవడం, ప్రతి 20-30 సంవత్సరాలకు పాలకులు మారినప్పుడు కొత్త రాజ్యాంగాలను రూపొందించడం జరుగుతుందని చెప్పారు.కానీ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తయినా, పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ దాని ప్రాథమిక స్వరూపాన్ని ఎవరూ మార్చలేకపోయారని. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి బలమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు ఉన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగస్వామి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జె.ఎం.డి. రఫీ, సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, అబ్దుల్లాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్టీఫెన్, ఫకీర్ అహ్మద్, రవీంద్ర, బాల లింగస్వామి పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**వెలుగోడు, ఏప్రిల్ 14 (నంది పత్రిక):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వెలుగోడు టౌన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల వైస్ ఎంపీపీ కొడావత్ శంకర్ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ వేల్పుల జయపాల్, సీనియర్ బంజారా నాయకులు కె. నాగేష్ నాయక్, ఉపాధ్యాయులు నాగస్వామి నాయక్ పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు.అంబేద్కర్ గారు దేశానికి అందించిన రాజ్యాంగం మరియు సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని కొనియాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు.

## " హైజాకైన అబేత్కరిజం "



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సమరసతా సాంఘిక్ నిర్వహించి, అసలు సిసలైన అంబేత్కరిజాన్ని సమాజానికి పరిచయం చేశారు.శాఖా కార్యక్రమం తరువాత, జిల్లా కార్యవాహ వడ్ల వీరేంద్ర ఆద్వర్యంలో ప్రారంభమైన బౌద్ధిక్ కార్యక్రమంలో విభాగ్ ఇతిహాస్ సంకలనా ప్రముఖ్ మన్నవ వేణుగోపాల్ బౌద్ధిక్ ప్రముఖ్ గా అంబేత్కర్ కాలం నాటి దేశ కాల పరిస్థితులను, వారు ఎదుర్కొన్న కుల వివక్షను, అవమానాలను కళ్ళకు కట్టారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ, సనాతన ధర్మానికీ, దేశానికి వ్యతిరేకంగా ప్రవర్తించలేదని, సంఘ్ కార్యక్రమాలను అతి దగ్గరగా పరిశీలించి హిందూ సమాజాన్ని నిట్టి నిలువుగా చీల్చే అంట రాని తనం ఆనవాళ్ళు కూడా లేని అసలు సిసలైన సమరసతను దర్శించి సంఘ్ స్ఫూర్థిని ప్రశంసించారు.ఆయన ఉదాత్త వ్యక్తిత్వాన్ని ఆయన నిర్వహించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను వివరించారు.విఘటన, విద్రోహకర, మతమౌఢ్యపు సంస్థలు మనువాద స్ఫూర్తిని వక్రీకరించి, దళితలను రక్షణ కవచంగా వాడుకుంటూ తమ మత మార్పిడి, దురాక్రమణ చర్యలకు అంబేద్కరిజాన్ని ఆయుధంగా వాడుకున్నారు.అంబేత్కర్ ఏనాడు దేశభక్తికి వ్యతిరేకంగా ప్రవర్తించలేదని వివిధ సందర్భాలలో ఆయన మాటలు తెలియ జేస్తాయి.బౌద్ధిక్ అనంతరం పథ సంచలనం చేస్తూ సమీప అంబేత్కర్ విగ్రహం దగ్గరకు చేరి ఆయనకు పుష్పమాలలర్పించి ఘనంగా నివాళులర్పించారు.సదరు కార్యక్రమంలో జిల్లా సంఘ్ చాలక్ చిలుకూరి శ్రీనివాస్, విభాగ్ సహ కార్యవాహ రామాంజనేయులు, సంఘ్ జ్యేష్ట కార్యకర్తలు, నంద్యాల జిల్లా సంఘ్ బాధ్యులు, స్వయం సేవకులు, బాల స్వయం సేవకులు పాల్గొని భారత్ మాతా కీ జై నినాదాలతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగించారు.

## ప్రభుత్వ ప్రయివేట్ ప్రజా సంఘాల కుల సంఘాల ఆద్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..



**బేతంచెర్ల ఏప్రిల్ 14 ( నందిపత్రిక )** బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం ( ప్రభుత్వ ఆస్పత్రి) దగ్గరలో ఉన్న, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్.భీమ్ రావ్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని, ఆయన విగ్రహానికి టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబేద్కర్ సేవలను కొనియాడి, నివాళులు అర్పించారు. ఎంఎల్ఎ కోట్లతో పాటు టిడిపి,జన సేన,.బిజెపి నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ప్రజాసంఘాల, కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ గజ మాలలతో, ఉత్సాహ భరితంగా డీజే సౌండ్లతో, అట్ట హాసంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే బేతంచెర్ల తహసీల్దార్, ప్రజా పరిషత్, నగర పంచాయితీ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు అధికారులు నిర్వహించారు.గ్రామాలలో ప్రయివేట్ స్కూళ్లలో, కార్యాలయాల్లో కూడా బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. బేతంచెర్ల పట్టణంలో ట్రాఫిక్ కు అంతరాయం కలుగ కుండా, పోలీసులు బందో బస్తు నిర్వహించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.. బాబా సాహెబ్ అంబేద్క 135 జయంతి విజయోత్సవ సంబరాలు



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి 135 వేడుకలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనం నిర్మాణం చేసిన మహనీయుడు యావత్ ప్రపంచం గుర్తించే విధంగా దళిత జాతి దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు జై మాదిగ సేవా సంఘం ఆధ్వర్యంలో జై మాదిగ సేవా సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాదిగ గారి ఈ శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ రాముడు మాదిగ శ్రీశైలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వెంకట్ మాదిగ ఆత్మకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ మాదిగ కార్యక్రమంలో అంబేద్కర్ గారికి పూలమాలలు సత్కరించి ఘనంగా చేయటం జరిగినది రాజ్యాంగం నిర్మాత దళిత జాతి దేవుడు అంటూ మాట్లాడటం జై మాదిగ సేవా సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాదిగ మీడియా సమావేశంలో మాట్లాడటం జరిగినది

## సుంకలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కోట్ల సుజాతమ్మ



**నంది పత్రిక -ప్యాపిలి** మండల పరిధిలోని వెంగళంపల్లి గ్రామ సమీపాన వెలసిన సుంకలమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**విశేష పూజలు హారతి**ఆలయానికి చేరుకున్న సుజాతమ్మ గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేసి, అమ్మవారి శేషవస్త్రాంతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ ఆ తల్లి దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భక్తిభావం పెంపొందడమే కాకుండా, గ్రామస్తుల మధ్య ఐకమత్యం పెరుగుతుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయ సీలమ్మ,శంకర్,రాంబాబు,రమేష్ పాల్గొన్నారు.

### అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించిన టిడిపి నాయకులు రమణారెడ్డి

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కల్లూరు మండలం బొల్లారం గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మంగళ వారం పంచాయితీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన సేవలను కొనియాడారు. రమణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను వడబోసి భారత రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన న్యాయవాద, ఆర్థిక, రాజకీయ సంఘ సంస్కర్తగా అంటరానితనం నిర్మూలనకు పాటు పడ్డారని మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంపీటీసీ మస్తాన్ నాయుడు, రమణారెడ్డి,సానం జయన్న గౌడు,జగన్మోహన్,వెల్ఫేర్ సహాయకులు హజరత్ మౌలాలి,ఇంజనీరింగ్ సహాయకులు కల్పలత, హార్టికల్చర్ సహాయకులు నాగేంద్రమ్మ,తదితరులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయం, సమానత్వం సిద్ధించాలంటే రాజ్యాధికారం సాధన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళి.....

## జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్

**బద్వేల్ ఏప్రిల్ 14నంది పత్రిక :** అంటరానితనం, అణచివేత, వివక్షత లేని సామాజిక న్యాయం, సమానత్వం సిద్ధించాలంటే అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా అణగారిన వర్గాలు ఐక్యంగా పోరాడి సాధించుకున్నప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం పి పి కుంట ఏబీ బర్ధన్ కాలనీ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్ర డాక్టర్ అంబేద్కర్ నగర్ లో రామ్‌జీ సక్పాల్, భీమాబాయి దంపతులకు జన్మించిన డా బి. ఆర్ అంబేద్కర్ చిన్నప్పటి నుంచే కుల వివక్ష, అంటరానితనం ముంబైలోని చదువును ప్రారంభించి అమెరికాలోని,ఇంగ్లాండ్‌లోని ఉన్నత విద్య, న్యాయవాదిగా ఉత్తీర్ణులై అంది వచ్చిన అవకాశాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా తను నమ్మిన సిద్ధాంతం అణగారిన వర్గాలు రాజ్యాధికారాన్ని చేపట్టాలని లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. అంటరానితనం, వివక్షత, అణచివేతలకు కారణమైన హిందూ మతం అనుసరించే మనువాద సిద్ధాంతం, చాతురు వర్ణ వ్యవస్థ మనుషులు మనుషులుగా చూడని, మనుషులను విడదీసే మనువాదాన్ని వ్యతిరేకించి, ప్రతులను దగ్ధం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. గుడి, బడి, కూడు, గూడు, గుడ్డ, గౌరవం ఇవ్వకుండా వివక్షతను అంతర్భాగం చేసిన హిందూ మతం అణగారిన వర్గాలు విడనాడాలని సామాజిక న్యాయం సమానత్వం కల్పించే మతంలోకి మారాలని పిలుపునిచ్చిన సామాజిక విప్లవకారుడు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కుల మత ప్రాంత భాష సాంస్కృతి వర్ణ జాతి లింగ వివక్షత లేని రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. వివక్షత, హిందుత్వ వాదానికి వ్యతిరేకంగా పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న దళితుల రాజ్యాధికారం నెరవేరడం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరాన్ని వారు గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు ఆలోచనలకు భిన్నంగా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి, సంఘ్ పరివార్ కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో భావం పేరుతో భాష పేరుతో ప్రజల మధ్య వైశ్యాలను రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని, అంబేద్కర్ పై అవాకులు చవాకులు పేలుతూ, అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడి చేసి, స్వతంత్ర సంస్థలన్నిటిని సంపరివార చేతుల్లో పెట్టుకొని నిరంకుశంగా వ్యవహరిస్తూ సంపద అంతా కొంతమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించి సంపద సృష్టించే శ్రామిక జనం అణగారిన వర్గాలను కట్టు బానిసలుగా చేసుకొని దోపిడీకి ద్వారాలు తెరిచే విధంగా చట్టాలను మార్పులు చేశారన్నారు. మనసు నిండా మనువాదాన్ని నింపుకొని అంబేద్కర్ జయంతి నాడు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ నేతలు నిస్సిగ్గుగా నివాళు లర్పిస్తూ అంబేద్కర్ ఆలోచనలకు, ఆయన రచించిన రాజ్యాంగానికి సమాధి చేయాలని చూస్తున్నారని వారి



ఆరోపించారు. అంబేద్కర్ కలలు గన్న దళితులు విద్యావంతులు కావాలని, ఉన్నత చదువులతో ఉద్యోగ ఉపాధి అవకాశాలతో ఉన్నత పదవులు పొందాలని జనాభా ప్రాతిపదికన ఆర్థిక రాజకీయ సామాజిక అవకాశాల్లో సమానంగా పంపిణీ జరగాలని జనగణనలో కులగనను ఆర్థిక రాజకీయ సామాజిక కోణాలలో సర్వే జరగాలని అంటరానితనం వివక్షత నుండి విముక్తి కోసం మతం మారిన దళితులకు రిజర్వేషన్ రద్దు చేసే ఆలోచనకు స్వస్తి పలకాలని, మనువాద రాజకీయాలకు సమాధి కట్టేందుకు సమైక్యంగా సమరసిల పోరాటాలకు శ్రీకారం చుట్టడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘనమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శులు పివి రమణ ఇమ్మానియేల్ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, పొంగూరు నాగరాజు విజయమ్మ ఏరియా కార్యవర్గ సభ్యులు సనమాల చెన్నయ్య శాఖ కార్యదర్శులు వెంకటయ్య ఓబులేసు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఖాదర్ బాషా కమిటీ సభ్యులు గురయ్యా లక్ష్మమ్మ ఓబులమ్మ సుప్రజ సుబ్బరాయుడు రాజేష్ ఓబుళపతి భాష పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**వెలుగోడు, ఏప్రిల్ 14 (నంది పత్రిక):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వెలుగోడు పట్టణంలో టిడిపి పార్టీ కార్యాలయం నందు ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అన్నారపు శేషిరెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవించేలా రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎంఏ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, డా. జాకీర్ హుస్సేన్, అమీర్ హంజా, మండ్ల శంకర్ రెడ్డి, వీరభద్రుడు, బలుసా రాము, తాళ్లూరి నాగరాజు, బంకు శీను, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13వ జయంతి వేడుకలు నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కల్లూరు అర్బన్ 33వ వార్డ్, పాత కల్లూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించిన పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి . మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, మరియు నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది...

# చంద్రబాబు విజన్ తో మైనారిటీ యువతకు ఉజ్వల భవిష్యత్తు

**రూ. 2.75 కోట్లతో ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు,లైబ్రరీల ఆధునీకరణలి**

**రాష్ట్రంలో 36 కేంద్రాలకు 216 కంప్యూటర్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పన**

**మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడిలి**

**శిక్షణ కేంద్రాల్లో కొత్త కంప్యూటర్లు, ఆధునిక సాఫ్ట్ వేర్ ఏర్పాటు**

**ఏఐ, సైబర్ నెట్ వర్క్, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి డిమాండ్ కోర్సులకు శిక్షణ**



**అమరావతి, ఏప్రిల్14. నంది పత్రిక:** రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాల్లో రూ. 2.75 కోట్లు వ్యయంతో ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో కొత్త కంప్యూటర్లు, ఆధునిక సాఫ్ట్ వేర్ తో పాటు, లైబ్రరీల ఆధునికరణ చేపడుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన రూ. 2.75 కోట్లు మొత్తం ప్రభుత్వం మంజూరు చేసి ఉర్దూ అకాడమీకి జమ చేయడం కూడా జరిగిందని మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని 36 కేంద్రాలలో 216 కొత్త కంప్యూటర్లు, కొత్త యూపీఎస్ లు, లేజర్ జెట్ ప్రింటర్లు, స్కానర్ లతోపాటు ఆధునిక సాఫ్ట్ వేర్ ఏర్పాటు, లైబ్రరీల ఆధునీకరణ చేపడుతున్నట్లు అయన తెలిపారు. ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి యువతకు కొత్త కోర్సులు నేర్పించబోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ), సైబర్ నెట్ వర్కింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, జావా, పైతాన్, గ్రాఫిక్ డిజైనింగ్ లాంటి, దేశ విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షకులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇప్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

**చంద్రబాబు విజన్ తో మైనారిటీ యువతకు ఉజ్వల భవిష్యత్తు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ తో మైనారిటీ యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తున్నదని మైనారిటీ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం, ఉర్దూ భాషాభివృద్ధికి సీఎం చంద్రబాబు పక్షపాతిగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. చంద్రబాబు సారథ్యంలోనే ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, లైబ్రరీల ఆధునీకరణ యువత భవిష్యత్తును అత్యున్నత స్థాయిలో మార్చబోతున్నదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం నవ్యాంధ్రలో 36 కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, (65 మంది బోధన సిబ్బంది,25 మంది ఇతర సిబ్బందితో) మరియు 36 ఉర్దూ లైబ్రరీలను కాపాడుకుంటూ రావడం జరిగిందన్నారు. 2014-2019 లో ఉర్దూ అకాడమీకి ఏకంగా రూ. 160.62 కోట్లు నిధులు ను సీఎం చంద్రబాబు విడుదల చేశారని, ఈ నిధులతో శిక్షణ కేంద్రాలు అత్యాధునిక ల్యాబ్ లుగా మారి వేలాదిమంది నిరుద్యోగ యువతకు సాఫ్ట్ వేర్ రంగంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణను అందిపుచ్చుకున్న యువత ఎంతోమంది దేశ విదేశాల్లోని ప్రముఖ అంతర్జాతీయ సంస్థల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తూ ఆర్థిక అభివృద్ధి వైపు అడుగులు వేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019-2024 లో ఉర్దూ శిక్షణ కేంద్రాలను, లైబ్రరీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఫరూక్ విమర్శించారు. బడ్జెట్ విడుదల చేయకపోవడంతో గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో శిక్షణ కార్యక్రమాలు నిలిచిపోయి, మౌలిక సదుపాయాలు దెబ్బతిని, మైనారిటీ యువత కలలు కనుమరుగయ్యే దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక బడ్జెట్ కేటాయిస్తూ రావడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు. ఉర్దూ శిక్షణ కేంద్రాలను పటిష్టం చేయడం, లైబ్రరీలను ఆధునికరించడం కోసం ప్రతి కేంద్రానికి 5 నుండి 6 కొత్త కంప్యూటర్లు, ప్రింటర్లు ఇతర మౌళిక సదుపాయాలు, ఆధునిక సాఫ్ట్ వేర్ ను ఏర్పాటుచేసి సరికొత్త హంగులతో పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపే, యువతకు ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగించే విధంగా శిక్షణ కోసం, లైబ్రరీల ఆధునికరణకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను, ఉర్దూ లైబ్రరీలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిందిగా ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, డైరెక్టర్ గౌస్ పీర్ లకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు.

# పిఎం సూర్య ఘర్ పథకంను ప్రారంభించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల ఏప్రిల్ 14 ( నందిపత్రిక )** బేతంచెర్ల మండలం రేపల్లె గ్రామంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకమును, డోన్ నియోజకవర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజలు మేళ తాళలతో ఎంఎల్ఎ కు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డోన్ ఎంఎల్ఎ కోట్లజయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ,ఈ పథకం ద్వారా గృహాల పైభాగాన సోలార్ ఫ్యానళ్లను ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందన్నారు.ఎస్సీ, ఎస్టీలు తమ గృహాల పైన సోలార్ ఫ్యానళ్ళను ఏర్పాటు చేసుకున్న వారికి,ఈ సూర్య ఘర్ పథకం ద్వారా 100% సబ్సిడీని పొందవచ్చునని కోట్ల ప్రజలకు తెలిపారు.లాంఛనంగా బేతంచెర్ల మండలం,రేపల్లె గ్రామంలోఈ పథకం శిలాఫలకంను ప్రారంభించారు.సంబంధిత అధికారులు కూటమినాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కేరళలోని ప్రాచీన దేవాలయాల దర్శనం పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు



**పోరుమామిళ్ల ఏప్రిల్ 14 (నంది పత్రిక ):** కేరళ రాష్ట్రంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం మరియు వడక్కునాథన్ శివాలయంలను మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మించబడిన అతి పురాతన దేవాలయం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం ఎంతో మహిమలు కలిగినదని తెలిపారు. ప్రతి రోజూ దేశ విదేశాల నుండి వేల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే త్రిశూర్‌లోని వడక్కునాథన్ శివాలయం దాదాపు 1800 సంవత్సరాల క్రితం పరశురాముడు ప్రతిష్ఠించిన ప్రాచీన క్షేత్రమని చెప్పారు. ఈ ఆలయంలోని మూలవిరాట్ నెయ్యితో కప్పబడి సుమారు పది అడుగుల ఎత్తులో ఉండటం విశేషమని తెలిపారు.ఈ దేవాలయాలకు దేశ విదేశాల నుండి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారని, ఎంతో మహిమ కలిగిన పుణ్యక్షేత్రాలని ఆలయ నిర్వాహకులు వివరించినట్లు నాగార్జున రెడ్డి తెలిపారు.

# ప్రజా సంఘాల, వామపక్ష పార్టీల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.




**నందికొట్కూరు ఏప్రిల్ 14( నంది పత్రిక)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1 35వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజాసంఘాల జేఏసీ నాయకులు డాక్టర్ వెంకటేష్,కాటేపోగు జాన్, మహిళా సంఘం నేతలు రంగమ్మ ల ఆధ్వర్యంలో పట్టణంలో కొత్త బస్టాండ్ దగ్గర నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను చేతబుని, డీజే డప్పుల దరువుతో జై భీమ్ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జేఏసీ నేతలు మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ డీ.వెంకటేష్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ నాయకులు కాటేపోగు జాన్, టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎండి జమిల్, కెవిపిఎస్ మహిళా నాయకురాలు రంగమ్మ,జయ,సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, వై నరసింహులు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పిక్కిలి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు , తమ కార్యకర్తలతో కలిసి భారీ గజమాలతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ నేతలు మాట్లాడుతూ నాటి సమాజంలో అసమానతలు కలిగిన సమాజంపై, కొనసాగుతున్న వివక్షతపై, స్వాతంత్ర ఉద్యమ వీరుడుగా, తొలి న్యాయశాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించి భారత రాజ్యాంగాన్ని రచించి, అసమానతలు లేని సమాజం కోసం స్వేచ్ఛ సమానత్వం హక్కులను కల్పిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాడుతునే ఆధునిక భారతదేశపు పునాదులను బలోపేతం చేసిన ఘనత మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కుతుందని వారు కొనియాడారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని, ఆయన కృషి ఫలితమే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా హక్కులు అనుభవిస్తూ జీవించగలుగుతున్నారని వారు పేర్కొన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ నేతలు ఆవాజ్ కమిటీ నాయకులు రెహమాన్, ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు రహమాన్, బి ఎస్ పి నంద్యాల జిల్లా అధ్యక్షులు గద్దల లాజర్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మజీద్, ఎం ఈ ఎఫ్ నాయకులు గాంధీ , ఎమ్మార్పీఎస్ నాయకులు పరిమళ రాజు, మరియు మాల మహానాడు నాయకులు అబ్రహం, బండారు శ్రీనివాసులు, పేరుమళ్ళ మధు, అరే రాజు, దేవా రాజశేఖర్, మాధవ రంగస్వామి, సిపిఎం సిపిఐ ఎంఎల్, కెవిపిఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 14** ఆదోని కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదనంతరం భారత రాజ్యాంగ ప్రియంబుల్ ను సామూహికంగా వాచనం చేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ శ్రీ హాజీ రజా అహ్మద్ మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థకు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ న్యాయవాదులు జి.వి.దేశాయ్, ఎల్.కె.జీవన్ సింగ్, తబ్రేజ్ , హ్.అంజినప్ప , జి.నాగేంద్ర, న్యాయవాదులు ఎ.రామంజి , హైదర్ భాషా, వీరన్న నాయుడు అంబేద్కర్ జీవిత విశేషాలు మరియు ఆయన చేసిన కృషిపై అద్భుతమైన ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ శ్రీ ఇ. రామంజనేయులు, ట్రెజరర్ కుమారి సుమంగళ, లైబ్రేరియన్ శ్రీ పూజారి ఈరన్న, లేడీ రిప్రజెంటేటివ్ కుమారి కె. అర్చనలతో పాటు న్యాయవాదులు తబ్రేజ్, విరూపాక్షి రెడ్డి, బాబు సాహెబ్, అ.లక్ష్మీనారాయణ , రాజారత్నం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమంగళ మరియు అర్చన న్యాయవాదులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.



# అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన అత్యవసరం





### భవన నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ అనుమతులు తప్పనిసరి
### అగ్నిమాపక వారోత్సవాల ద్వారా భద్రతపై చైతన్యం
### అప్రమత్తతతోనే ప్రాణఆస్తి నష్టం నివారణ
### గృహాల్లో విద్యుత్, గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు అవసరం
### మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 14(నంది పత్రిక):–** అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణం టెక్కే మార్కెట్ యార్డ్‌లోని అగ్నిమాపక శాఖ కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిధులుగా పాల్గొని అగ్నిమాపక దళ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ ప్రసాద్, సహాయ ఫైర్ అధికారి రఘునాథ్, రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఎన్సిసి అండ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణ దృష్ట్యా అగ్నిమాపక భద్రతా నిబంధనలు పాటించడం తో పాటు, పరికరాల సరైన వినియోగంపై శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాల్లో మాక్ డ్రిల్స్ మరియు అవగాహన ర్యాలీలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో అప్రమత్తత పెంపొందించాలన్నారు. "అగ్ని ప్రమాదాలను ముందుగానే నివారించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా నగరాల్లో నిర్మాణమవుతున్న భారీ భవనాలకు అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ సులభంగా తిరిగేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అత్యవసర నిష్క్రమణ మార్గాలు (ఎమర్జెన్సీ ఎగ్జిట్లు) ఏర్పాటు చేయడం కూడా తప్పనిసరి అన్నారు. అదేవిధంగా టపాకాయల గోదాములు నిర్వహించే వారు చట్టబద్ధమైన లైసెన్సులు కలిగి ఉన్నారా అనే అంశాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలైన బండి ఆత్మకూరు, మహానంది, శ్రీశైలం ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "సురక్షిత పాఠశాలలు – సురక్షిత ఆసుపత్రులు – అగ్ని ప్రమాదాలపై అప్రమత్తమైన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంట్లో విద్యుత్ వైర్లింగ్, గ్యాస్ స్టవ్ వినియోగం, సిలిండర్ నిర్వహణ వంటి అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, పిల్లలను అగ్గిపెట్టెలు, బాణసంచా వంటి ప్రమాదకర వస్తువుల నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఇటీవల ఏసీలు, ఫ్రిజ్‌లు పేలిపోవడం వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. సిలిండర్ వినియోగం అనంతరం రెగ్యులేటర్‌ను తప్పనిసరిగా ఆపడం, పరికరాలను సమయానికి సర్వీస్ చేయించడం వంటి సాధారణ జాగ్రత్తలు ప్రాణాలను రక్షించగలవని తెలిపారు. గతంలో నంద్యాల రూరల్ ప్రాంతంలో గ్యాస్ సిలిండర్ పేలి జరిగిన ప్రాణనష్టాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ అప్రమత్తత ఎంత ముఖ్యమో వివరించారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ చర్యలపై ప్రతినెల సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి సంస్థ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆధునిక సాంకేతిక వ్యవస్థల ద్వారా ఉరుములు, పిడుగులు వంటి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు అందిస్తున్నదని తెలిపారు. ఈ సమాచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు. అంతకుముందు అగ్ని బాపక శాఖ సేఫ్టీ పరికరాలను మంత్రి, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి

### నంద్యాలలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ
### సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ మార్గమే ఆదర్శం
### అంబేద్కర్ జయంతిని ఐక్యంగా జరుపుకోవాలి
### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 14(నంది పత్రిక):–** భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తదితరులు ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతోత్సవ కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్, అన్ని సంఘాల నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగుస్వామి, దండు వీరయ్య, డివియంసి సభ్యులు నాగభూషణం, డా. బాలస్వామి, కె. చిన్న వెంకటస్వామి, బాలునాయక్, వెంకటసుబ్బయ్య, త్యాగరాజన్, చెన్నమ్మ, లక్ష్మి, శ్రీనివాసులు, రామచంద్రుడు, సుధాకర్, బాబురావు,శ్రీరాములు తదితరులు పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం గౌరవకరమని తెలిపారు. అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింతగా వ్యాప్తి చేయడానికి నంద్యాలలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ భవనం ద్వారా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునే ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సందేశం విస్తృతంగా వ్యాపిస్తుందని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ జయంతిని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ఆయన ఆశయాలను గౌరవించాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గం అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెలలో బాబూ జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే మరియు భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. అంబేద్కర్ గారి స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిందని, ఆయన ప్రజల అభ్యున్నతి, దేశాభివృద్ధి, సమానత్వ సాధన కోసం చేసిన అపారమైన కృషి అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల మతాలకన్నా ప్రజా సంక్షేమమే ముఖ్యమనే సిద్ధాంతంతో ఆయన జీవితం నడిచిందని కొనియాడారు. అంబేద్కర్ గారు చిన్నతనంలో ఎన్నో వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ, ఉన్నత విద్యను సాధించి గొప్ప స్థాయికి ఎదిగారని గుర్తుచేస్తూ, నేటి యువత కూడా విద్యను ఆయుధంగా తీసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకుని సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. లా, ఎకనామిక్స్, ఫిలాసఫీ, సోషియాలజీ వంటి అనేక రంగాల్లో ఆయన విశిష్ట పాండిత్యం కలిగిన మహనీయుడని, పుస్తకాలు మరియు పత్రికల ద్వారా సమాజానికి దిశానిర్దేశం చేశారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో ఏడు అంబేద్కర్ గురుకులాలు, 38 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువుల పట్ల అంబేద్కర్ గారికి ఉన్న గౌరవం అపారమని, తన గురువు పేరునే తన పేరుగా పెట్టుకోవడం ద్వారా గురుభక్తిని చాటుకున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీ4' కాన్సెప్ట్ ద్వారా పరస్పర సహకారం, సేవాభావం పెంపొందించి అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. మనమందరం ఒకటిగా, టీమ్ స్పిరిట్‌తో పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలమని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ఈ ప్రదేశాన్ని ప్రజలే స్వయంగా ఎంచుకోవడం ఆనందకరమని, మున్సిపల్ యంత్రాంగం సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణంపై మాట్లాడుతూ, ప్రస్తుత భవనం నాణ్యత తక్కువగా ఉండటంతో మరమ్మత్తులు చేపట్టామని, భవిష్యత్తులో పెద్ద సమావేశాలకు అనుకూలంగా కొత్త భవనం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. పీవీ నగర్‌లో కొంత భూమి అందుబాటులో ఉందని, ప్రజలు సూచించిన ప్రత్యామ్నాయ స్థలాలను రెవెన్యూ శాఖ ద్వారా పరిశీలించి, భూసేకరణ అనంతరం ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ అవసరాలను ధైర్యంగా ముందుకు వచ్చి తెలియజేయాలని సూచించారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, కమ్యూనిటీ అవసరాల కోసం ఎవరైనా ముందుకు వస్తే ప్రభుత్వం ఎల్లప్పుడూ స్వాగతిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి, వివిధ సంఘాల నాయకులకు పంపిణీ చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యక్రమం సందర్భంగా మంత్రి, కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## రేపటి నుండి ఇంటిగణనపై శిక్షణ తరగతులు

### నగరపాలక కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ పి.విశ్వనాథ్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఇంటిగణనలో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, సమగ్ర సమాచార సేకరణతోనే ప్రభుత్వానికి సరైన ప్రణాళికలు రూపొందించే అవకాశం ఉంటుందని నగరపాలక కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ పి.విశ్వనాథ్ తెలిపారు. భారతదేశ గణన – 2027 కార్యక్రమంలో భాగంగా నగరానికి సంబంధించి ఎంపికైన ఎన్యూమరేటర్లు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, సూపర్వైజర్లకు బుధవారం నుండి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెన్సస్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఇంటిగణన ప్రక్రియలో ప్రతి వివరాన్ని నిశితంగా నమోదు చేయడం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ స్కూల్, దామోదరం సంజీవయ్య మెమోరియల్ మున్సిపల్ స్కూల్, డాక్టర్ పి.జె. అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్‌లలో మొత్తం 490 మంది ఎన్యూమరేటర్లు, 79 మంది సూపర్వైజర్లు, 28 మంది ఫీల్డ్ ట్రైనర్లకు ఇద్దరు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ నెల 15 నుండి 17 వరకు మొదటి బ్యాచ్, 21 నుండి 23 వరకు రెండో బ్యాచ్‌కు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా. ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేట్ కార్యక్రమం.



**బేతంచెర్ల ఏప్రిల్ 14 ( నంది పత్రిక ).** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్బంగా, తలసేమియా పిల్లల కోసం, ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామంలో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు వల్లంపాటి అనిల్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమం లో స్వచ్చందంగా 42 మంది యువకులు బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

## అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిసెట్టి సుప్రజ ఘన నివాళులు



**పోరుమామిళ్ల ఏప్రిల్ 14 (నంది పత్రిక ):**అంబేద్కర్ జయంతి సందర్భంగా పోరుమామిళ్లలో మూడు రోడ్ల కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిసెట్టి సుప్రజ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, జనరల్ సెక్రటరీ ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. అదేవిధంగా మండల బీజేపీ నాయకులు దుల్ల శ్రీనివాస్ రెడ్డి, పోకల బ్రహ్మయ్య, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రమణయ్య, నాగేంద్ర, యువ నాయకుడు రాళ్ళపల్లి సాయి, ఓబీసీ జిల్లా కార్యదర్శి టెంకాయల గురయ్య, కిసాన్ మోర్చా నాయకులు వంకదారి జయరాం, పోటులురయ్య, భరత్, చెన్నయ్య, నాగరాజు, సిద్దయ్య, రామస్వామి, జిల్లా కార్యదర్శి మరియు ఓబీసీ నాయకుడు రమణాచారి, జనసేన నాయకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 14నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగనిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి కమిషనర్ ఎన్.మౌర్య, అధికారులు పుష్పంజలి సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని తెలిపారు. సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, విద్య, శాంతిని నెలకొల్పేందుకు కృషి చేసిన మహోన్నత నాయకుడు అని కొనియాడారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం-కరస్పాండెంట్ రత్నం



**బద్వేల్ ఏప్రిల్ 14 (నంది పత్రిక):**బద్వేల్ పట్టణంలోని స్థానిక రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 135 జయంతి సందర్భంగాకరస్పాండెంట్ రత్నం, డైరెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుండే సామాజిక వివక్షత కారణంగా ఆయన ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు.అయినప్పటికీ తన కలలను, ఆశయాలను ఎన్నడూ వదులుకోలేదు. విజయానికి విద్య కీలకం అని బలంగా విశ్వసించారు. ఆయన కఠోరంగా చదువుకొని కొలంబియా విశ్వవిద్యాలయం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి డిగ్రీలు పొందారు. అభ్యసనం పట్ల ఆయనకున్న అంకితభావం, ఆయన్ను న్యాయం మరియు సమానత్వం కోసం ఒక శక్తివంతమైన స్వరంగా నిలబెట్టింది. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని జరుపుకుంటాము అన్నారు. ఆయన చేసిన సేవలను స్మరించు కుంటూ మానవత్వం మరియు విద్యపై ఆయన సందేశాన్ని వ్యాప్తి చేస్తారు. బలంగా ఉండాలని కష్టపడి పని చేయాలని మరియు ఎల్లప్పుడు సరైన దానికోసం నిలబడాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం మనకు బోధిస్తుందన్నార. ఈ కార్య క్రమంలోహెడ్ మాష్టర్ జి. సుబ్బయ్య, ఉఫాద్యాయనీ ఉఫాధ్యాయులు సరోజమ్మ,బ్యూలా,అనూష, కల్పన,లాల్ బూ,అంజలి,రాజ కుమారి,నాగలక్ష్మి,,జిలాని, రజియా,హరిత,ఫార్వతి, నాగయ్య, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## చుంచులూరు లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మద్రిపాడు ఏప్రిల్ 14నంది పత్రిక** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను చుంచులూరు గ్రామం నందు తంగేడుపల్లి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అణచివేతల మధ్య పుట్టి,అవమానాల మధ్య పెరిగి,విద్యను ఆయుధంగా చేసుకుని ప్రపంచాన్ని గెలిచిన మహానేత అంబేద్కర్ అని,దేశానికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా ఉపాధి హామీ పనులు

## జాబ్ కార్డు అప్డేట్ లేదు కూలీల సంఖ్య పెంచేది లేదు నీళ్లలో పనులు పనులు చేసిన వారికి పడని బిల్లులు సంతకాలు లేకుండా పేమెంట్లు మండల సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరంలో పిడి దృష్టికి ఆసక్తికర విషయాలు

**సిరివెళ్ల :- (నంది పత్రిక)** వలసలు నివారించి ఉన్న ఊరిలోనే పనులు కల్పించాలన్న సదుద్దేశంతో జాతీయ ఉపాధి హామీ పనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి. ప్రభుత్వ ఆశయాలను ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా కూలీల సంఖ్య పెంచకుండా పనులు చేసిన వారికి సకాలంలో వేతనాలు ఇవ్వకుండా అసలు పని చేయని వారికి వేతనాలు వేసి నీళ్లలో సైతం పనులు చేసిన ఎత్తుపోయే ఉపాధి హామీ పనులు నంద్యాల జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ దృష్టికి వచ్చాయి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో మంగళవారం జరిగిన ఉపాధి హామీ బహిరంగ చర్చ వేదిక నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మరియు ఏపీ డి ఎంపీడీవో హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామాల వారీగా జరిగిన సామాజిక తనిఖీ నివేదికను బహిరంగంగా ప్రవేశపెట్టారు. ప్రతి గ్రామంలో కూలీలకు నీడ కల్పించడం లేదని ప్రథమ చికిత్స అడ్రస్ అందుబాటులో లేదని తనిఖీ బృందం పీడీ దృష్టికి తీసుకువచ్చారు. సంతకాలు లేకున్నా పేమెంట్ చేసినట్లు మరికొన్ని పనులు చేసినప్పటికీ సకాలంలో పేమెంట్ చేయలేదని తెలియజేశారు. సిరివెళ్ల మండలం గుంపురమామిదిన్నె గ్రామంలో జాబ్ కార్డులు 40% అప్డేట్ చేయలేదని హాజరులో కొట్టు వేసి వేతనాలు ఇచ్చినట్లు మరియు నీళ్లల్లో పనులు చేసినట్లు వివరించారు. కామినేని పల్లె గ్రామంలో పనులు చేసినట్టు హాజరు ఉన్నప్పటికి వేతనాలు అందించలేదని కూలీల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. ఓపెన్ ఫోరం ఉన్నట్లు అధికారులు హాజరవు తున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ బోయలకుంట్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల శోకాస్ నోటీసు జారీ చేయాలని ఏపీవో రామసుబ్బయ్యను ఏపీ డి పిడి ఆదేశించారు. సిరివెళ్ల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేరని ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసిన మొక్కలు చెట్లు లేవని సంతకాలు చేసుకోకుండా పేమెంటు ఇచ్చారని అన్నారు సర్వ శిక్ష అభియాన్ కింద 50 లక్షలకు పైగా జరిగిన వర్కులకు సంబంధించిన రికార్డులు ఇవ్వలేదని బహిరంగ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు మోత్కుపల్లి గ్రామంలో కూలీల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదన్నారు. మహదేవపురం గ్రామంలో జాబ్ కార్డులు 50 శాతానికి కూడా అప్డేట్ కు నోచుకోలేదని కూలీల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని రికార్డులు మెయింటెనెన్స్ చేయకుండా అవగాహన లోపంతో ఉడతా భక్తిగా విధులకు హాజరవుతున్నారా అంటూ ప్రశ్నించారు. గోవింద పల్లె కోటపాడు జీనపల్లె వెంకటాపురం వీరారెడ్డి పల్లె తదితర గ్రామాలలో జాబ్ కార్డులను 100% అప్డేట్ చేసి కూలీల సంఖ్య పెంచేందుకు తక్షణమే కృషి చేయాలని ఆదేశించారు. ఎర్రగుంట్ల గ్రామంలో జామ చెట్లు చనిపోయాయని కొందరికి హాజరులో ఉన్నప్పటికీ పేర్లు పేమెంట్ చేయలేదని తెలియజేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని లేని పక్షంలో మేటీలతోనే పనులు కల్పించి సకాలంలో వేతనాలుఅందించేందుకుటీఏలు కృషి చేయాలని ఆదేశించారు.



## 'రాజ్యాంగం' దేశానికి దిక్సూచి :

### ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా: ఏప్రిల్: 14: (నంది పత్రిక )** దేశానికే దిశ నిర్దేశం చేసే గ్రంథం భారత రాజ్యాంగమని, దానిని రూపొందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. అంబేద్కర్135 జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ అంబేద్కర్ ఒక్క మతాన్ని కో, కులానికో చెందిన వ్యక్తి కాదని ప్రపంచాన్ని భావితం చేసిన మేధావి మహనీయుడు ఉన్నారు. బాల్యము నుండే కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పట్టుదలతో ముందుకు సాగిన యోధుడని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితో పాలనా సాగిస్తుంది అన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ముందుకు సాగడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకుని సమాజంలో సామాజికంగా ఆర్థికంగా ప్రతి ఒక్కరూ ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,ఎంపీపీ మిద్దె నీలమ్మ, మండల కన్వీనర్లు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, పోతులపాడు గ్రామం మాజీ సర్పంచ్ రవికాంత్, తర్తూరు దేవస్థాన కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, తర్తూరు రమణారెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న, సుధాకర్ చౌదరి, జంగాల పెద్దన్న, వేణుగోపాల్ రెడ్డి, మందడి దొరబాబు రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, రవికుమార్ యాదవ్, డివిఎంసి నెంబర్ లింగాల స్వాములు, నల్లబోతుల రాముడు, మాజీ గ్రామ సర్పంచ్ బాలయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



**నందికొట్కూరు ఏప్రిల్ 14( నంది పత్రిక)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళ వారం పట్టణంలో వైయస్సార్సీపి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధార ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ ధార వైసిపి నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వైవి రమణ, కోకిల రమణారెడ్డి, మన్సూర్ అహ్మద్, యాట ఓబులేష్,జగన్ రఫీ, రైతు సంఘం నాయకులు బాబు, మాధురి గౌడ్, వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజ్, పట్టణ అధ్యక్షులు చరణ్, వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధు, యూత్ అధ్యక్షులు లడ్డు, మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళి

### బనగానపల్లె కోవెలకుంట్లలో పండ్లు బెడ్లు, మజ్జిగ పంపిణీ



**బనగానపల్లె ఏప్రిల్ 14 నంది పత్రిక** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కోవెలకుంట్ల బనగానపల్లె మరియు వివిధ మండల కేంద్రాల్లో రాజకీయ, ఉద్యోగ, ఉపాధ్యాయులు మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళి అర్పించారు.బనగానపల్లె లో దళిత సంఘాల నాయకులు కేడెం సుబ్బారాయుడు, దస్తగిరి, మెట్టుపల్లె సత్యము అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించాగా కోవెలకుంట్లలో జనసేన నాయకులు దొడియం గుర్రప్ప, కిట్టు మొదలగు వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత సంఘ నాయకులు ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. కోవెలకుంట్ల లో జనసేన నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు భారతదేశంలో దళిత బడుగు బలహీన వర్గాలు సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అది మహానుభావుడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలననే అన్నారు. ముక్యంగా భారతీయ మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్రాలు ఉండాలని,చట్ట సభల్లో స్త్రీ లకు రిజర్వేషన్ ఉండాలని ఆనాడు అంబేద్కర్ మహసయుడు రాయడం వల్ల ఈనాడు మహిళలకు చట్ట సభల్లో 331/2శాతం రిజర్వేషన్ దక్కిందన్నారు.మన రాజ్యాంగం ను గౌరవించేలా డాక్టర్ అంబేద్కర్ ను మనమంతా స్మరించు కోవాలని తెలిపారు. కార్యక్రమం లో సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వస్థత రక్షణ మహోత్సవములు ప్రముఖ పాస్టర్ డాక్టర్ శ్యామ్ బాబు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఏప్రిల్ 14 కుప్పం :-** కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం, పొగరు పల్లెలో పరలోక దర్శనం మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు దైవ సేవకులు ప్రముఖ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ శ్యామ్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం స్వస్థత రక్షణ మహోత్సవములు ఘనంగా జరిగింది. పరలోక దర్శనం ప్రత్యేక గాయకురాలు షారోన్ ఆధ్వర్యంలో సంఘ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో యేసుక్రీస్తు గీతములను ఆలపించారు. అనంతరం ముఖ్య ప్రసంగికులు డాక్టర్ ఎం శ్యామ్ బాబు, పాస్టర్ అనిల్, పాస్టర్ స్టీఫెన్ సన్ ఏసుక్రీస్తు సందేశాన్ని బోధించారు. అలాగే ప్రత్యేకమైన గానం రెవరెండ్ యెహెజ్కేల్ బాబు ఆలపించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకురాలు శారద, ఎం ఎడిషన్ బాబు, ఎం షారోన్, పాస్టర్ పి పాల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతోనే సామాజిక మార్పు సాధ్యం: జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 14 (నంది పత్రిక ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి పరిమితమైన నాయకుడు కాదని, ఆయన యావత్ ప్రపంచానికే స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ముఖ్యంగా అంబేద్కర్ ప్రబోధించిన "చదువుకో, సంఘటించు, పోరాడు" అనే నినాదం నేటి యువతకు ఎంతో అవసరమని, విద్య ద్వారానే అణగారిన వర్గాల తలరాతలు మారుతాయని ఆయన పేర్కొన్నారు. సమాజంలో కులమతాల వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వం, సౌభ్రాతృత్వంతో మెలిగినప్పుడే అంబేద్కర్ కలలుగన్న నవభారతం సాధ్యమవుతుందని, ఆ దిశగానే జనసేన పార్టీ అడుగులు వేస్తోందని లక్ష్మయ్య గారు స్పష్టం చేశారు. ఒక సమాజం సాధించిన ప్రగతిని ఆ సమాజంలోని మహిళలు సాధించిన అభివృద్ధిని బట్టే తాను కొలుస్తానని అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, సామాజిక న్యాయం కోసం పోరాడటమే మనం ఆ మహనీయుడికి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## జర్నలిస్ట్ స్వామన్న ను పరామర్శించిన వైసీపీ నేత డాక్టర్ సుధీర్ ధార.



**నందికొట్కూరు ఏప్రిల్ 14( నంది పత్రిక )** గత కొన్ని రోజుల క్రితం కత్తితో దాడి ఘటనలో తీవ్ర గాయాలై కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన జర్నలిస్ట్ స్వామన్న ను మంగళవారం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ సుధీర్ దార పట్టణ అధ్యక్షులు మన్సూర్ మరి వైసీపీ నాయకులతో కలిసి ఏబీఎన్ పాలెం లోని విలేఖరి గృహానికి చేరుకొని పరామర్శించారు. విలేఖరి స్వామన్న కుటుంబానికి ఎల్లవేళలా వైసీపీ పార్టీ అండగా ఉంటుందని వారు భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మార్కెట్ రాజు, వై వి రమణ,యాట ఓబులేష్, ఉపేంద్ర రెడ్డి, బోల్లెద్దుల చిన్నికృష్ణ, రవికుమార్, మరియు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సాధికారతకు బాటలు వేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు ఏప్రిల్ 14( నంది పత్రిక)** బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, మహిళలు మరియు కార్మికుల, సమ సమాజ స్థాపనకై, అలుపెరుగని పోరాటం చేసి దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రచించి సేవలు అందించిన మహనీయులు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు చేయాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం పట్టణంలోని బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని మిడుతూరు రోడ్, మున్సిపాలిటీలోనే అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య టిడిపి నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ఆదర్శవంతమైన భారత రాజ్యాంగ రచన తద్వారా ప్రజలకు లభించిన స్వేచ్ఛ సమానత్వం హక్కులు భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమేనని ఆయన కొనియాడారు. మహిళల సాధికారత కార్మికుల హక్కుల కోసం, అసమాన తలపై పోరాటం చేసిన పోరాటయోధుడు, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సుబ్రమణ్య, కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఏ ఈ దినేష్, సహకార సొసైటీ చైర్మన్ ముర్తు జావలి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎండి జమీల్, దివిఎంసి నెంబర్ లింగాల స్వాములు,టిడిపి నాయకులు జాకీర్ హుస్సేన్, చిన్న రాజు, లాయర్ జాకీర్ హుస్సేన్, భాస్కర్ రెడ్డి,పలుచాని మహేశ్వర్ రెడ్డి, నిమ్మకాయల మోహన్, ఈ ఎం సురేంద్ర, మల్లికార్జున్ రెడ్డి, ధర్మారెడ్డి, రజిని కుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆర్ట్ దేశెట్టి శ్రీనివాసులు, డాక్టర్ వనజ,కళాకర్, నిమ్మకాయల రాజు, బోల్లెద్దుల రాజన్న, కాటే పోగు నాగ సురేష్, రసూల్ ఖాన్, అయ్యన్న, ఆచారి, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన నౌషద్ భాష



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త మరియు న్యాయవాది డా. బి.ఆర్. అంబేద్కర్ వారు సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారు. వారు చూపిన మార్గం మన సమాజానికి మార్గదర్శకం. వివక్షలు లేని, ప్రేమతో నిండిన సమాజం కోసం వారు చూపిన మార్గంలో నడవడం మన అందరి బాధ్యత. నేడు వారి జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ కర్నూలు రైల్వే స్టేషనలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నౌషాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మరియు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే స్టాఫ్, రైల్వే పోలీస్ సిబ్బంది. కర్నూలు మున్సిపాలిటీ ఎల్లప్ప ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు, చంద్ర, దినాకర్, శ్రీను. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కుమార్, అనిల్,నరసింహ రెడ్డి నగర్ యువకులు చిన్న, శాశాంక్, రాకేష్ , ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు,నాయడు. ట్రావెల్స్ అసోసియేషన్ ప్రసాద్, చిన్న వ్యాపార సంఘము నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న సిఐ యుగంధర్ కు ఘనంగా వీడ్కోలు....

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 14 నంది పత్రిక** బదిలీపై వెళుతున్న ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ను మంగళవారం సాయంత్రం పోలీస్ సిబ్బంది శాలువా , పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సీ.ఐ యుగంధర్ మాట్లాడుతూ.. సీఐగా 12 నెలల పాటు ఇక్కడ పనిచేయడం జరిగిందన్నారు. ఇక్కడి సిబ్బంది ప్రజలు , ముఖ్యంగా జర్నలిస్టుల సహాయ సహకారాలు మరువలేనివని కొనియాడారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్ఐలు , చిన్న పీరయ్య శ్రీనివాస గౌడ్, ఏఎస్ఐ వహాబ్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఏప్రిల్ 14 కుప్పం:** రాజ్యాంగ నిర్మాత, జాతిపిత, ప్రపంచ మేధావి, సంఘసంస్కర్త, దళిత బహుజనుల ఆశాజ్యోతి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శాంతిపురం నడిబొడ్డున అంబేద్కర్ సర్కిల్ వద్ద బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు. అలాగే కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ కుమార్, శాంతిపురం మండల ఇన్చార్జ్ వెంకటేష్ సింహాద్రి తదితరులు పాల్గొని జై భీమ్ నినాదాలతో ఘన నివాళులు అర్పించారు.

# ఏ కోడూరులో ఇంకిపోతున్న భూగర్భ జలాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 14 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న అయ్యవారి కోడూరు గ్రామంలో నీటి కొరత తలెత్తే ప్రమాదం ఉందని ఆ గ్రామ ప్రజలు మంగళవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మంచినీటికి సంబంధించి మూడు బోర్లు ఉన్నప్పటికీ భూగర్భ జలాలు తగ్గిపోతూ ఉండటం వల్ల నీళ్లు అంతంత మాత్రం గానే వస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో బి కోడూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి కొత్తపల్లి గ్రామం మీదుగా పైపులైన్ల ద్వారా గ్రామానికి నీటి సరఫరా జరుగుతూ ఉందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల క్రితం గ్రామంలో బోర్ల ద్వారా నీరు పుష్కలంగా వస్తూ ఉండటంతో బి కోడూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి ఏకోడూరు గ్రామానికి నీటి సరఫరాను నిలిపివేశారని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో అంతంత మాత్రంగానే నీళ్లు వస్తున్నాయని, లీకులు ఎక్కువగా ఉండటంవల్ల నీటి కొరత ఏర్పడుతూ ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఫోర్ లైను రోడ్డు నిర్మాణం జరుగుతూ ఉందని, ఈ రోడ్డు నిర్మాణం జరిగితే బి కోడూరు నుండి ఏ కోడూరు గ్రామం వరకు ఉన్న పైపులైన్లు ఫోర్ లైన్ రోడ్డు కారణంగా పైపులైన్లు ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఈ విషయాన్ని గుర్తించి, పైపులైన్లు ధ్వంసం కాకుండా ఇతర మార్గం ద్వారా పైపులైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. భవిష్యత్తులో గ్రామంలో నీటి కొరత ఎక్కువైతే బి కోడూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఏ కోడూరు గ్రామానికి నీటి సరఫరా చేసుకొని అవకాశం ఉంటుందన్నారు. గ్రామంలో పైపులైన్లు లీకుల కారణంగా నీటి సరఫరా తక్కువగా జరుగుతూ ఉందని నాలుగు రోజు క్రితం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది.

**లీకులపై చర్యలు తీసుకుంటున్నాం** గ్రామంలో ఏర్పడిన



లీకులపై చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి భార్గవి పేర్కొన్నారు. గ్రామంలో బోరు వద్ద లీకులు ఏర్పడడంతో రెండుసార్లు మరమ్మత్తు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. లీకులు వేయించిన ప్రతిసారి ఎవరో ఆకతాయిలు పైపులను ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే మూడు దపాలుగా పైపులైన్లకు సంబంధించి లీకులకు మరమ్మతు చేశామని పేర్కొన్నారు. ఎవరో ఆకతాయిలు చేస్తున్న పనుల కారణంగా నేటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతూ ఉందని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని కార్యదర్శి భార్గవి వివరించారు.

## విశ్వ మేధావి బి ఆర్ అంబేడ్కర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** విశ్వ (ప్రపంచ) మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు బోయ అభిప్రాయపడ్డారు. మంగళ వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన సేవలను కొనియాడారు. క్రాంతి నాయుడు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను వడబోసి భారత రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన న్యాయవాద, ఆర్థిక, రాజకీయ సంఘ సంస్కర్తగా అంటరానితనం నిర్మూలనకు పాటు పడ్డారని మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని క్రాంతి నాయుడు ఆయన సేవలను కొనియాడారు. ముందుగా స్థానిక పాత బస్టాండు నందలి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో లాయర్స్ బార్ కౌన్సిల్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శ్రీ బండారి చంద్రుడు ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, కేకేసి సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఏజాజ్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పగిడాల అమన్, రాష్ట్ర ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, డిసిసి మాజీ అధికార ప్రతినిధి రామాంజనేయులు, ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కిశోర్, సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, అబ్దుల్ హై, కేశవరెడ్డి, జయకుమార్, షబ్బీర్, జావిద్, ఆసిఫ్ అలీ ఖాన్, రంగస్వామి, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ సీనియర్ నాయకులు జగన్నాథం

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యాలయం నందు బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి శ్రీ మహేష్ అధ్యక్షత వహించగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు జగన్నాథం పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మౌ గ్రామంలో రాంజీ మాలోజీ,బీమా భాయ్ లకు 14వ సంతానంగా జన్మించి న అంబేద్కర్ చిన్నతనంలోనే ప్రాథమికవిద్యా భాషలో అనేక అంటరానితనం అస్పృశ్యత లను అనేక సమస్యలను ఎదుర్కొని ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్ పీహెచ్డీ పట్టా పొంది భారతదేశ స్వాతంత్ర అనంతరం ఏర్పడినటువంటి కేంద్ర ప్రభుత్వం లో న్యాయశాఖ మంత్రిగా



మొదట బాధ్యతలు తీసుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యశీ లో అంటరానితనాన్ని వెనుకబడిన వర్గాలకు రాజ్యాం గ హక్కులను పరిరక్షించడానికి అనేక దేశాలు తిరిగి ఆ దేశాలలో ఉన్న రాజ్యాంగాలన్నిటిని చదివి లండన్ లైబ్రరీలో ఉన్నటువంటి అన్ని పుస్తకాలను చదివిన మొదటి వ్యక్తి కారల్ మార్క్స్ అయితే రెండవ వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని అలాంటి వ్యక్తిని ఆనాడు కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారత రాజ్యాంగ తయారీ కమిటీకి చైర్మన్ గా చేసి భారత రాజ్యాంగాన్ని ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేటట్లు వారి హక్కులను రక్షించుకునేటట్లు భారత రాజ్యాంగాన్ని రూపొందించారు జరిగినది మన రాజ్యాంగం చేతితో రాయబడిన ఏకైక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అలాంటి రాజ్యాంగానికి వ్యతిరేకులైన ఈనాటి పాలకులు నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని మనువాదాన్ని తీసుకురావాలని చూస్తున్నటు వంటి బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మన హక్కులను మన రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవాలని దేశంలో దళితుల పైన మైనార్టీల పైన గిరిజనుల పైన రోజురోజుకు అధికార జులుముతో దాడులు చేస్తూ చంపుతుంటే కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం కూడా వారి పైన జరిగిన దాడులను నివారించ డానికి ప్రయత్నం చేయడం లేదు కావున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మన దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి పేదవాడు కార్మికులు ఉద్యోగులు అందరూ కూడా కలిసి కేంద్ర ప్రభుత్వం పైన పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు నగర అధ్యక్షులు చంద్రశేఖర్ నగర కార్యవర్గ సభ్యులు బిసన్న కిట్టు సి.కుమార్ నల్లన్న అశోక్ రామ చంద్రుడు శాఖ కార్యదర్శి రామోజీ కోటమ్మ సుధాకర్ కల్లూరు మండలం నాయకులు రాముడు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 14 (నంది పత్రిక):** దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాలల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గాలిపోతుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంరుద్రవరం లోని బస్టాండ్ దగ్గర అమ్మవారి శాల ఎదురుగా డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాలి పోతుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించినఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రజా సంఘాల నాయకులు జజ్జారి మరియదాస్ రుద్రవరం మండల అధ్యక్షులు గాలిపోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశంలో అట్టడుగు కులాల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దళితులకు ఏ ఫలాలు అయితే అవసరమో వాటి కోసం నిరంతరం శ్రమించి రాజ్యాంగాన్ని రక్షించి ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ వారందరూ ఎలా బ్రతకాల్లో నిలువెత్తును మార్గదర్శకాలు ఇప్పుడు ఫలిస్తున్న అంటే ఆయన పెట్టి ఆయన పెట్టిన బిక్ష అని కొని ఆడుతూ ఘనంగా పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు నాయకులు బడుగు బలహీన వర్గాల అందరూ కలిసి పూలమాలతో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అబ్దుల్, ఎల్లప్ప ,సత్తారు స్వామి , దాసు ,ఆనందు ,రాయుడు చంటి ,త్యాగరాజు గుర్రం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వజనని జీవన శిల్పం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్

**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక రాజ్ విహార్ సెంటర్లోని అంబేద్కర్ భవన్ నందు డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దళిత



హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సి.మహేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక సజీవ ప్రభాతం. సాంస్కృతిక రాజకీయ దార్శనికుడు అన్నారు. ప్రపంచ పరిణామానికి ఆయువు పోసిన జ్ఞాని అన్నారు. ఆకాశపు టంచులు దాటిన కీర్తి ప్రతాక అన్నారు. కేవలం ఒక నాయకుడు గానే కాదు ప్రపంచ పరిణామాన్ని ప్రవహింపజేసిన జ్ఞాన హిందువుగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు అన్నారు. అంబేద్కర్ మరో బుద్ధుడు. బోధిసత్వుడు. ప్రపంచ వైతాళికుడు. ప్రపంచ గమనానికి నిర్దేశకుడు అన్నారు. అంబేద్కర్ భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం సౌభ్రాతృత్వం భావనను పరిచయం చేసిన మరో రూసో.హెగెల్ శిష్యుడుగా ఆజన్మాంతం కుల. మత నియంతృత్వాలను ఎదిరించిన యోధుడన్నారు. 'జై భీమ్' అనేది కేవలం నినాదం కాదు శక్తితో నడవడం,స్వచ్ఛమైన జీవితంతో సాగడం,సంపదన సృష్టించడం అయితే అంబేద్కర్ ఆలోచనలకు భిన్నంగా ఈనాడు రిజర్వేషన్లను దళితులకు పూర్తిగా చెందకుండా చేయడమే గాక వారి ప్రతిభ పైనా, ఉనికిపైన నిరంతరం దాడులు చూస్తున్నమన్నారు. డిలిమిటేషన్ పేరుతో దక్షిణ భారతంలో ఎంపీ,ఎమ్మెల్యే సీట్లు తగ్గించి రాజకీయాల్లో వీరిని నామమాత్రం చేయాలనే భావనలు కూడా అంబేద్కర్ ఆలోచనలకు వ్యతిరేకం అన్నారు. అంబేద్కర్ ఒక్కొక్క సందర్భంలో ప్రతి వాదిగా విప్లవ కారుడుగా,పోరాట వీరుడుగా, మహార్ బిడ్డగా, రాజ నీతిజ్ఞుడుగా మనకు స్ఫూర్తినిస్తున్నాడన్నారు. ఆయన జీవితమే మనకు అధ్యయన కేంద్రం అన్నారు ఈనాడు బహుజన రాజ్యాధికారాన్ని కుల నిర్మూలన సిద్ధాంత దీక్షతో సాధించాలి.అదే అంబేద్కర్ జయంతికిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎం.బిసన్న సి.కుమార్.కోటమ్మ.నల్లన్న కుమార్ రాజా. రవి బి.రాముడు నాగరాజు. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో మొదలైన దేవర కార్యక్రమాలు

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 14 (నంది పత్రిక):** రుద్రవరం మండల కేంద్రంలో మంగళవారం దేవర కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 20, 21 తేదీల్లో గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో నిర్వహించనున్న ఈ వేడుకల్లో భాగంగా, మొదటిరోజు మాల పేటలో పెద్దమ్మ దున్నపోతుకు మహిళలు ఘనంగా పూజలు నిర్వహించి



గ్రామోత్సవాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా గద్దె చెప్పేవారు పెద్దమ్మ చరిత్రను భక్తులకు వివరించగా, దేవర ఉత్సవాల్లో భాగంగా దున్నపోతును పూజించి గ్రామంలోని ప్రతి కాలనీలో ఊరేగింపు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, ఆయకట్టు మాలలు, ఆయకట్టు మాదిగలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడండి..



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 14 (నంది పత్రిక):** ఈనెల 20, 21 తేదీలలో రుద్రవరంలో జరుగుతున్న పెద్దమ్మ జాతర సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారి ఏడి,డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, ఇన్చార్జి ఈవో వద్దె రామకృష్ణ పంచాయతీ సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక 1వ సచివాలయంలో పెద్దమ్మ జాతర సందర్భంగా గ్రామంలోని వసతులపై పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కాలనీలలో వీధిలైట్లు, పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి కొళాయిలు మరమ్మతులు, పైపులైన్ల ఏర్పాటు, తదితరు అంశాలపై సిబ్బందితో మాట్లాడారు. జాతర సందర్భంగా వచ్చే ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు చేయాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బి కోడూరులో తీరిన మంచినీటి కష్టాలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 14 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో మంచినీటి కష్టాలు ఎట్టకేలకు తీరాయి. మంగళవారం గ్రామ సచివాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించిన అనంతరం స్పెషల్ ఆఫీసర్



గాయత్రి ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామంలో ఐదు సంవత్సరాలుగా ఆరో ప్లాంట్ మరమ్మతులకు నోచుకోక ప్రజలు మంచి నీటికి చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. బి కోడూరు గ్రామానికి సమీపంలో ఉన్న కొత్తపల్లి గ్రామానికి వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకునే పరిస్థితిలు నెలకొని ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుతం గ్రామంలో ఆరోఓ ప్లాంటును పునరుద్ధించడం వల్ల నీటి కొరత సమస్య తీరిపోయిందని అన్నారు. బి కోడూరులో మెయిన్ రోడ్డు ఆక్రమణలకు గురి అయిందని ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని పేర్కొన్నారు. వేసవి కాలం కావడం వల్ల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరిగిందని చెప్పారు. ఇదిలా ఉండగా స్పెషల్ ఆఫీసర్లు అన్నం పురుషోత్తం, చంద్రమౌళి, అనూష, గాయత్రి తదితరులు వారికి కేటాయించిన గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించారు

## పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ జయంతి

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 14:** రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మంగళవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించారు. ఏ ఎస్ ఐ లు మహబూబ్ బాషా అక్బర్ తోపాటు పోలీస్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం చేశారు. బడుగు బలహీన వర్గాల వారికి, వారి అభ్యున్నతి కొరకు అంబేద్కర్ చేసిన సేవలను పోలీసులు కొనియాడారు. ఇదిలా ఉండగా బండి ఆత్మకూర్ మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో గాయత్రి, ఏ పీ డాక్టర్ వసుధా రెడ్డి, ఏవో శ్యామల, అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని సచివాలయాల్లో, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు.




## గంజాయి సాగు పై సమాచారం ఉన్నవారు పోలీసులకు సమాచారం ఇవ్వండి

### ఏ ఎస్ పి మంద జావలి

**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 14 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఆళ్లగడ్డ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఏఎస్పీ మందా జావలి కేసు వివరాలను వెల్లడించారు. ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన కొండబోయిన నరసింహుడు (65) అనే వ్యక్తి తన పొలం సమీపంలో రహస్యంగా గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసు బృందం దాడులు నిర్వహించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 3 కిలోల 250 గ్రాముల బరువున్న గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు వైఎస్ఆర్ జిల్లా బ్రహ్మంగారిమఠం ప్రాంతం నుండి గంజాయి విత్తనాలను తెచ్చి, ఇక్కడ రహస్యంగా సాగు చేస్తున్నట్లు విచారణలో తేలింది.ఈ సందర్భంగా ఏఎస్పీ మందా జావలి మాట్లాడుతూ, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాల పట్ల పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా లేదా విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోం, అని ఆమె హెచ్చరించారు. గంజాయి సాగుపై సమాచారం ఉన్నవారు ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆమె పేర్కొన్నారు. ఈ దాడుల్లో పాల్గొన్న ఆళ్లగడ్డ రూరల్ సీఐ బివి రమణ, ఎస్సై వరప్రసాద్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.



## మాధవరం పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ జయంతి

**మంత్రాలయం, న్యూస్) :** మండల పరిధిలోని మాధవరం పోలీస్ స్టేషన్ లో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాధవరం ఎస్సై విజయ్



కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్





**జూపాడు బంగ్లా: ఏప్రిల్: 14: (నంది పత్రిక )** సమ సమాజా నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీడీవో గోపికృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న, ఎస్ఐ. కె. మల్లికార్జున అన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్ప గుచ్చాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమే ఆయుధాన్ని ఎక్కిపెట్టిన దార్శనికుడు అంబేద్కర్ అని తెలిపారు . నిరుపేద అణగారిని వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. దళిత, మహిళ, హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని అని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి పద్మావతమ్మ, ఏఎస్ఐ సంజీవ, ఎంపీపీ మిద్దె నీలమ్మ, ఏవో మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ అన్వర్, ఆంజనేయులు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జయరాం



**నంద్యాల రూరల్ , ఏప్రిల్ 14 (నంది పత్రిక):-** గ్రామీణ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జయరాం పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సునీల్ షారోన్ ఆదేశాల మేరకు సిఐ జయరాం సోమవారం మండలం లోని పోలూరు గ్రామం నందు సచివాలయంలో మహిళలకు శక్తి యాప్ , శక్తి టీమ్ల పనితీరు గురించి వారికి అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి, గ్రామీణ మహిళలు ఎప్పుడైతే చట్టాలపై అవగాహన మరియు సమాజంపై అవగాహన ఉంటుందో ఆ పల్లెలే దేశానికి, రాష్ట్రానికి పట్టుకొమ్మలు అవుతాయి. మీ యొక్క పిల్లల ప్రవర్తనను కూడా ఎప్పటికప్పుడు మీరు గమనిస్తూ ఉండాలి . నేటి సమాజం లో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందువలన పిల్లలకు ఇన్స్టా మరియు ఫేస్బుక్ లకు అలవాటు కాకుండా వారి యొక్క ప్రవర్తనను గమనిస్తూ ఉంటూ, వారు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా మంచి నడవడిక గల పిల్లలకు తయారు చేయడం పూర్తి బాధ్యత మీదే. మహిళలు దేనిలో కూడా తక్కువ కాదు అని గ్రామీణ ప్రాంత మహిళలు , పొదుపు సంఘాలైతేనేమి ప్రభుత్వ పథకాలను కూడా సద్వినియోగం చేసుకుంటూ ఈరోజు ఎంతో ముందు ఉన్నారు. మీ యొక్క ప్రతి ఫోన్ లో శక్తి యాప్లో డౌన్లోడ్ చేసుకొని ఆపద సమయంలో శక్తి యాప్ను ఉపయోగించుకోవాలి, ఏదైనా పట్టణ ప్రాంతాలకు వెళ్లినప్పుడు వన్ స్టాప్ సెంటర్లను ఉపయోగించుకోవాలని అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా తెలపడం జరిగింది. సైబర్ నేరాల పై కూడా అవగాహన కల్పించడం జరిగినది సైబర్ టోల్ ఫ్రీ కాల్ 1930 ఏదైనా నేరం జరిగినప్పుడు112 ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగినది.

## బీసీవై పార్టీ రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహారదీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు - ఎపిసిసి ఓబిసి కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ శొంటి నాగరాజు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్లో బీసీ హక్కుల పరిరక్షణ కోసం బోడే రామచంద్ర యాదవ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా, వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర పీసీసీ ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు సి శొంఠి నాగరాజు దీక్ష స్థలానికి చేరుకుని రామచంద్ర యాదవ్ ని కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, బీసీలు రాష్ట్రానికి వెన్నుముక అని, "బీసీలు రెండు కళ్ళు" అని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈరోజు బీసీలను చిన్న చూపు చూస్తూ అణగదొక్కే ప్రయత్నాలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో బీసీలకు న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు.అమరావతి నిర్మాణం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకూడదని, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు సముచిత హక్కులు కల్పించాలని నాగరాజు డిమాండ్ చేశారు. అలాగే బీసీ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేపట్టిన ఈ ఆమరణ నిరాహార దీక్షకు రాష్ట్రంలోని ప్రతి బీసీ వర్గం మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ నియోజకవర్గాల్లో అధికంగా ఉన్న బీసీ ప్రజల హక్కుల కోసం ముందుకు రావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ బీసీ వర్గాల అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటుందని, వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో ఈ పోరాటాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అవసరమైతే ఈ ఉద్యమాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కూడా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిమేకల సతీష్ విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరాశెట్టి నరసింహారావు, రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ సెక్రెటరీ గోలి నాగపవన్ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి యువత కు ఆదర్శం డాక్టర్. బి.ఆర్ అంబెడ్కర్ మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్ . రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం , న్యూస్ :-** నేటి యువత కు డాక్టర్ .బి. ఆర్ అంబేద్కర్ ఆదర్శమని మంత్రాలయం ప ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం లో ప్రజాసంఘాలు అధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన డాక్టర్. బి. ఆర్ అంబెద్కర్ 135వ జయంతి వేడుకలు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా డాక్టర్. బి. ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందన్నారు. నందదమూరి తారకరామారావు తెలుగు ఆత్మగౌరవం కోసం పోరాడుతూ, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ రోజు కూడా తెలుగు దేశం పార్టీ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. సమాన అవకాశాలు, విద్య, ఉపాధి ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో రాష్ట్రంలో సమానత్వం, సామాజిక న్యాయం బలోపేతం అవుతున్నాయని తెలిపారు. అలాగే యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ యువతలో స్ఫూర్తిని నింపుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారులి.డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానం కోసం చేసిన సేవలు అమూల్యమని ఆయన అన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని, ముఖ్యంగా యువత ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు ప్రజాసంఘాలు నాయకులు టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి కి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు నాయకులు , అంబెద్కర్ యుత్ సభ్యులు , ఎస్ఐ మల్లికార్జున కూటమి పార్టీ నాయకులు వరదరాజు , బోయ వెంకటేష్ ,కమ్మసాలి నరసింహ , మద్రి శివ కుమార్ , రాజన్న , కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



**కొత్తపల్లి - నంది పత్రిక:** బడుగు, బలహీన వర్గాలతో పాటు దేశప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బీల రావ్ రాంజీ అంబేడ్కర్ అని వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జి దారా సుధీర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఘనంగా 135 అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంతకు ముందుగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలిగా వచ్చి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పాటుపడిన సంఘసంస్కర్త అన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థికవేత్త, న్యాయవాది అన్నారు. అంటరానితనం. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘసంస్కర్త, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం కృసిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఎన్నో ఉన్నత చదువులు



చదివి ప్రపంచ మేధావిగా పేరుప్రఖ్యాతలు పొంది ప్రపంచ దేశాలలో కొనియాడ బడుతున్న గొప్ప మేధావి అని అభివర్ణించారు. అదేవిదంగా వీరాపురం గ్రామంలో ఐఆర్ఎస్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్' అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామానికి చెందిన స్వామిదాసు పీఈటీ రవికుమార్ అంబేడ్కర్ విగ్రహా నిర్మాణానికి 5 సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. మండలంలోని పెద్దగుమ్మడాపురం సచివాలయం నందు తహసీల్దార్ ఉమారాణి అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర నాయకుడు యాట ఓబులేసు, జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి, మాజీఎంపీపీ కుసుమలత, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మాజి సింగల్ విండో చైర్మన్ రామసుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సింగారం వెంకటరమణ(రంగ) మహబూబ్ బాషా, కో ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఇంటలెశ్చువల్". పోరం నియోజకవర్గ ఇన్చార్జి నారాయణ రెడ్డి, పబ్లిసిటి వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు రహంతుల్లా, వైఎస్సార్సీపీ జోనల్ సెక్రటరి మునిరంగ, మాజీ సర్పంచులు మారెన్న, బాల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ శివన్న, మాజీ ఉప సర్పంచు బొల్లు శ్రీనివాసులు యాదవ్, వైఎస్సార్సీపీ నాయకులు సోమల రవీంద్రారెడ్డి, లోకేశ్వర రెడ్డి, రమేష్బాబు, చిన్న చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, సమానత్వ మహాగ్ని జ్వాల డా. బి.ఆర్.అంబేద్కర్

### సామాజిక న్యాయాన్ని, దేశ స్వావలంబనను, జాతీయకరణను దెబ్బతీసే కార్పొరేట్ మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం

### 135 వ అంబేద్కర్ జయంతి - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ





**కర్నూలు ప్రతినిధి. ఏప్రిల్ 14 . (నంది పత్రిక ):** భూములను, ప్రభుత్వరంగ సంస్థలను, ప్రజా ఆస్థులను కార్పొరేట్ వర్గాలకు కట్టబెడుతున్న కేంద్రంలోని మోడీ - షా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. కర్నూల్ నగరంలో అంబేద్కర్ భవన్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యూ నగర అధ్యక్షులు సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి టీ. తిరుపాల్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జోహలాపురం రాజు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అగ్రగామి పాత్రని నిర్వహించిన డా. బి.ఆర్.అంబేద్కర్ స్వేచ్చను, సమానత్వాన్ని సంపూర్ణంగా సామాజిక జీవితంలో ప్రతిఫలింపజేయడానికి మహాగ్నిజ్వాలలు రగిలించారు. 135 సంవత్సరాల క్రితం జన్మించిన డా. అంబేద్కర్ దొంతర్లవారీ వ్యవస్థగా విడిపోయి అసమానతలకు, హింసకు, ఆధిపత్య కులాల దౌర్జన్యాలకు నిలయంగా ఉన్న భారతీయ సమాజాన్ని ప్రజాస్వామీకరించాలని అవిరళకృషి చేసారు. అందరితో సమానంగా దళితులకు త్రాగునీటి హక్కు కోసం మహోద్యమం నిర్మించారు. ఆధిపత్య కులాల ఆధిపత్యాన్ని స్థిరీకరిస్తూ, నిమ్నకులాల బానిసత్వానికి భావపరమైన ఆమోదాన్ని స్వీయంగా అంగీకరించే భోదనలు సాగించిన మనుధర్మాన్ని తగులబెట్టి తిరుగుబాటుని ప్రదర్శించారు. నేటి భారత పాలకులు ప్రజల మౌలిక సమస్యలను పట్టించుకోకుండా ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి పెట్టుబడిదారుల సేవలో తరలిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ రాజ్యాంగ మాములు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రవి, మల్లికార్జున, ఓబులేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇల్లే టార్గెట్.

### వెంకటాపురంలో చోరీ విఫలయత్నం

**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోనివెంకటాపురం 41 జాతీయ రహదారి ప్రక్కన గల వెంక`టాపురం గ్రామంలో గుర్తుతెలియని దొంగలు హల్చల్ చేసినట్లు గ్రామ స్తులు భయాందోళన వ్యక్తం చేశారు. వెంకటా పురం గ్రామంలోని జనార్దన్ రావు మరియు సత్యనారాయణ తదితరులు ఇతర గ్రామాలకు పట్టణాలకు వెళ్లి పిల్లకు తాళం వేసినట్లు గుర్తించిన గుర్తు తెలియని వ్యక్తులు ఐరన్ మరియు స్టీల్ రాడ్లు వెంట తెచ్చుకొని తాళాలు డోర్ గడేలు కీళ్లు సులభంగా తీసే విధంగా తెచ్చుకున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. నెంబర్ ప్లేట్ సరిగా లేని పల్సర్ బైక్ పై గ్రామంలోకి వచ్చి ఇంటి సమీపంలోని వ్యక్తుల శబ్దం విని గమనించడం పట్ల గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ ఐరన్ మరియు స్టీల్ రాడ్లు అక్కడే వదిలేసి పరారైనట్లు గ్రామస్తులు తెలియజేశారు. సంబంధిత అధికారులు స్పందించి గుర్తు తెలియని వ్యక్తుల పట్ల నిఘా ఉంచాలని గ్రామస్తులు తెలియజేశారు.





# డిజిటల్ బాట లో "జనగణన"

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి...



**వైయస్సార్ కడపబ్యూరో చీఫ్ ,ఏప్రిల్ 14నంది పత్రిక :** భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నిర్వహించనున్న 2027 జనగణన భాగంగా జిల్లాలో ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు 15 రోజుల పాటు ప్రత్యేక "స్వీయ గణన" (ావశ్రీట-జుఅబఎవతీఖఅశీఅ) ప్రచార కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం లో భాగంగా మొదటి దశలో 'ఇండ్ల జాబితా,గృహాల గణన' (ఎశీబంవశ్రీఅర్ఆఅస్త్ర & ఎశీబంఅఅస్త్ర జవఅంబం) ప్రక్రియను డిజిటల్ పద్ధతిలోచేపట్టనున్నారన్నారు. దీనిలో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30 వరకు (15 రోజులు) స్వీయగణన గడువు ఉంటుందన్నారు. మే 01 నుండి మే 30 వరకు (30 రోజులు) పాటు ఎన్యూమరేటర్లు నేరుగా ఇండ్ల కు వెళ్లి క్షేత్రస్థాయి గణన నిర్వహిస్తారు. ఏప్రిల్ 16న ప్రజా ప్రతినిధులతో ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ లో వరుసగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీలు, విద్యార్థులు, అంగన్వాడీ లబ్ధిదారులు, గిరిజన ప్రాంతాల ప్రజలు మరియు పారిశ్రామిక కార్మికులకు ప్రత్యేక రోజులను కేటాయించి అవగాహన కల్పిస్తారని జిల్లా కలెక్టర్ వివరించారు.

**15 రోజుల ప్రత్యేక ప్రచార ప్రణాళిక:** జనగణన సక్రమంగా సమగ్రంగా జరగడానికి ఏప్రిల్ 16 నుండి 30 వరకు రోజు వారీగా ప్రత్యేక విభాగాల కోసం ఈ క్రింది విధంగా కార్యక్రమాలు నిర్వహించ బడుతాయని తెలిపారు.

ఏప్రిల్ 16:గౌ.మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు పంచాయతీ ప్రతినిధుల స్వీయగణన

ఏప్రిల్ 17: సచివాలయ సిబ్బంది,జిల్లా కలెక్టర్లు మరియు ప్రభుత్వ శాఖాధిపతుల గణన.

ఏప్రిల్ 18: పద్మ అవార్డు గ్రహీతలు, క్రీడాకారులు మరియు సినీ ప్రముఖుల గణన.

ఏప్రిల్ 19 & 28: డ్వాక్రా (ాఎ+) మహిళా సంఘాల సభ్యుల కోసం ప్రత్యేక డ్రైవ్.

ఏప్రిల్ 20: ఉపాధి హామీ (చీ=జు+ూ) కూలీల కోసం పని ప్రదేశాల్లో మొదటి విడత గణన.

ఏప్రిల్ 21: జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల స్వీయగణన

ఏప్రిల్ 22: కళాశాల మరియు విశ్వవిద్యాలయ విద్యార్థుల భాగస్వామ్యం.

ఏప్రిల్ 23: అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, ఆశా కార్యకర్తల కోసం ప్రత్యేక కార్యక్రమం.

ఏప్రిల్ 24: గిరిజన ప్రాంతాలు మరియు వారపు సంతల్లో ప్రత్యేక అవగాహన.

ఏప్రిల్ 25: పట్టణ ప్రాంతాల్లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (=ఔూ) సమావేశాలు మరియు వృద్ధాశ్రమాలలో ప్రత్యేక గణన డ్రైవ్.

ఏప్రిల్ 26: జిల్లా కేంద్రాల్లో 'జనాభా గణన 5ఖ రన్' నిర్వహణ.

ఏప్రిల్ 27: ఫ్యాక్టరీలు, పరిశ్రమలు మరియు బ్యాంకింగ్ రంగ కార్మికుల గణన.

ఏప్రిల్ 28:డ్వాక్రా (ాఎ+) మహిళా సంఘాల సభ్యుల కోసం రెండవ విడత డ్రైవ్.

ఏప్రిల్ 29: పోలీస్ సిబ్బంది కోసం ప్రత్యేక స్వీయ గణన డ్రైవ్.

ఏప్రిల్ 30: ఉపాధి హామీ (న ఎన్ఆర్ఈజీఎస్ ) కూలీల కోసం పని ప్రదేశాల్లో రెండో విడత గణన. స్వీయగణన అనేది పూర్తిగా స్వచ్ఛందమైనదని, ఎవరైనా వ్యక్తిగతంగా స్వీయగణన పోర్టల్ ద్వారా వారి వివరాలను వారే స్వయంగా నమోదు చేసుకోవచ్చునని, తమ వివరాలను నమోదు చేసుకోని పక్షంలో,మే 1వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు నేరుగా మీ ఇంటికి వచ్చి వివరాలను సేకరిస్తారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, స్వీయగణన సౌకర్యాన్ని వినియోగించుకుని జనాభా గణనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన సంధ్య విక్రమ్ కుమార్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కోడుమూరు నియోజవర్గం సి బెలగల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కోడుమూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ ఈ సందర్భంగా సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సమానత్వం కోసం ఆయన కల్పించిన హక్కులను మన ప్రాంత అభివృద్ధి కోసం మనమంతా కష్టపడాలని ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలే దేశానికి వెలుగు.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 14 (నంది పత్రిక):** రుద్రవరంఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి స్టడీ ఉపాధ్యాయులు ధనశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అంబేద్కర్ జీవిత విశేషాలు, సమానత్వం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సమానత్వం, న్యాయం, విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మహానుభావులు. వారి ఆశయాలను ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరణలో పెట్టాలి. విద్య ద్వారానే మన సమాజం అభివృద్ధి చెందుతుందిఅని పేర్కొన్నారు.

# శిరివెళ్ల పంచాయితీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**శిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు డిప్యూటీ ఎంపీడీఓ ఇన్చార్జి ఈఓ అశ్విన్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి స్పెషల్ ఆఫీసర్ సి శివ మల్లేశ్వరప్ప మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప ఇతర ప్రముఖులు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి యమ గుర్రప్ప మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళల స్వేచ్ఛ స్వాతంత్రానికై అహర్నిశలు కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడి భూ సమస్యను పరిష్కరించాలి..!

### -కలెక్టర్‌కు విన్నవించిన ఆలయ ప్రధాన అర్చకులు





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . (నంది పత్రిక ):**పాణ్యం మండలం అనుపూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు తెలుగు పిచ్చయ్యకు ప్రభుత్వం కేటాయించిన భూమి ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో ఆయన ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కొత్తూరు ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ కోరారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాల్లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారికి ఆయన అర్జీని సమర్పించారు.లిఈ సందర్భంగా అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధులకు ఇచ్చిన భూమి సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్ కాకపోవడం విచారకరమన్నారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**"కలెక్టర్‌కు వేద ఆశీర్వచనం"** అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం తరపున జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌లను కంపమల్ల నారాయణ శర్మ ఘనంగా సత్కరించారు. వారికి పూలమాలలు, శాలువాలు కప్పి, స్వామివారి ప్రతిమను, ప్రసాదాన్ని అందజేశారు. అధికారులకు కంకణ ధారణ చేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికారు.

# విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . (నంది పత్రిక ):**భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యం లో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సెయింట్ లూక్స్ అంధుల విద్యార్థిని విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు ఓ.వెంకటరాముడు, దాసి కనకరాజు , వీరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా విచ్చేసిన మాణిక్యారావు, రఘు రామ్ వీరిద్దరికి నా కృతజ్ఞతలు .భాను సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ దాతలు మానవత్వం తో ముందుకు వచ్చి సహాయం అందిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి భాను సొసైటీ ముందు ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులు వరప్రసాద్, అఖిల్, శ్వేత అనూష, తదితరులు పాల్గొన్నారు.

# 1కోటి 58 లక్షల రూపాయల కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన ఉన్నతి, వడ్డీ లేని రుణాల పంపిణీ.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 14నంది పత్రిక** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకల అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు కేంద్ర ప్రభుత్వ పథకం ""పీఎం ఏజే ఏ వై " పథకాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సర్ఫ్ ) సమన్వయంతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.135 మంది ఎస్సీ ఎస్ హెచ్ జి లబ్ధిదారులకు 1కోటి 58 లక్షల రూపాయల కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన ఉన్నతి, వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగింది. వీటిలో ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ 67 లక్షల 50 వేల రూపాయలు, సర్ఫ్ ఉన్నతి లోన్ 74 లక్షల 70 వేల రూపాయలు, లబ్ధిదారుల వాటాగా 15 లక్షల 80 వేల రూపాయలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా సెర్ఫ్ ఉన్నతి పిఎం అజయ్ ఏపీ ఎస్ సి సి ఎఫ్ సి లిమిటెడ్ వారు 130 మంది ఎస్సీ ఎస్ హెచ్ జి లబ్ధిదారులకు కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన ఉన్నతి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన పథకం( పీఎం-అజయ్) షెడ్యూల్డ్ కులాల (య సి ) సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అని ఆమె అన్నారు.ఆదర్శ గ్రామాలను అభివృద్ధి చేయడం, ాజ యువతకు స్వయం ఉపాధి కోసం వ్యాపార రుణాలు, గ్రాంట్లు అందించడం ద్వారా పేదరికాన్ని తగ్గించడం లక్ష్యమని ఆమె అన్నారు. షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను (40% కంటే ఎక్కువ) 'ఆదర్శ గ్రామ'లుగా మార్చడం ప్రధాన ధ్యేయంఅన్నారు. స్వయం ఉపాధి కల్పనలో భాగంగా వ్యాపారాన్ని ప్రారంభించడానికి ప్రాజెక్ట్ వ్యయంలో 50% లేదా గరిష్టంగా ₹50,000 వరకు గ్రాంట్ (సబ్సిడీ) లభిస్తుందిని, కొన్ని ప్రాంతాలలో వడ్డీ లేని రుణాలతొ పాటు సబ్సిడీని కూడా ఈ పథకం కింద అమలు చేయటం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు షెడ్యూల్డ్ కులం (య సి ) వర్గానికి చెందిన వారై ఉండాలి.గ్రామంలో 40% కంటే ఎక్కువ య సి జనాభా ఉండాలి. వార్షికాదాయం రూ.2.5 లక్షల లోపు ఉండాలి (వ్యాపార గ్రాంట్ కోసం).అర్హులైన వారు గ్రామ పంచాయతీ లేదా మండల మహిళా సమాఖ్య (డ్వాక్రా) కార్యాలయాలను సంప్రదించి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ఈ పథకం ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గాల యువత, మహిళల స్వయంసమృద్ధికి, ఉపాధి అవకాశాలను పెంచడానికి దోహదపడుతుందన్నారు పథకం షెడ్యూల్డ్ కులాల (ాజ) సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అన్నారు. ఎస్.సి వర్గానికి చెందిన అభ్యర్థులు వారై ఉండాలి.గ్రామంలో 40% కంటే ఎక్కువ ాజ జనాభా ఉండాలి.వార్షికాదాయం ₹2.5 లక్షల లోపు ఉండాలి (వ్యాపార గ్రాంట్ కోసం).అర్హులైన వారు గ్రామ పంచాయతీ లేదా మండల మహిళా సమాఖ్య (డ్వాక్రా) కార్యాలయాలను సంప్రదించి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్ డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డ్వామా పిడి డాక్టర్ సిహెచ్ అప్పారావు, పి యం ఏ జె ఏ వై పిడి టి.మురళి, గృహ నిర్మాణ శాఖ పిడి, డీఇఓ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, బీసీ వెల్ఫేర్ అధికారి, డ్వాక్రా మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..



# భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏప్రిల్ 15న ఎంఎస్ఎంఈ పార్క్ పాలసీ అవగాహన సమావేశం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 14, నంది పత్రిక** జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై అవగాహన కార్యక్రమం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు ఈ సమావేశానికి భీమవరం శాసనసభ్యులు మరియు ఏపీపీఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొని పారిశ్రామికవేత్తలు, భూస్వాములు, రైతులతో ముఖాముఖి చర్చించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ ముఖ్యాంశాలను అధికారులు వివరించనున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల స్థాపనకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం, విద్యుత్, నీరు, రహదారి వంటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ మద్దతు, చిన్న, సూక్ష్మ పారిశ్రామిక యూనిట్లకు ప్లాట్ల కేటాయింపు, ఉపాధి అవకాశాల సృష్టి మరియు స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యం, అలాగే, పార్క్ అభివృద్ధిదారులకు సబ్సిడీలు, అనుమతుల సులభీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వంటి అంశాలపై వివరాలు అందించనున్నారు. ఈ సమావేశానికి భూస్వాములు, రైతులు, ప్రస్తుత పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ రంగంలో ఆసక్తి ఉన్న వారు పెద్ద ఎత్తున హాజరై పాలసీ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# విభిన్న ప్రతిభావంతుల కోసం 29 బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 14నంది పత్రిక** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో 202526 సంవత్సరానికి సంబంధించిన విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా రిజర్వ్ చేయబడిన 29 బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయబడినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న అంధులు, బధిరులు, శారీరక వైకల్యం కలిగిన వారు, ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు గల అభ్యర్థుల కోసం ఈ 29 పోస్టులు రిజర్వ్ చేయబడ్డాయని తెలిపారు. ఈ నోటిఫికేషన్ పూర్తిగా విభిన్న ప్రతిభావంతులకే పరిమితమని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల ఏప్రిల్ 21 లోపు సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించాలని సూచించారు. 01.07.2026 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలని, గరిష్ట వయస్సు 52 సంవత్సరాలు (42 + 10 సంవత్సరాల సడలింపు) కు మించకూడదన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నట్లుగా జిల్లా కలెక్టరేట్‌లో 42 పోస్టులు ఎటువంటి వయోపరిమితి, విద్యార్హత లేకుండా భర్తీ చేస్తారనే వార్తలు పూర్తిగా అవాస్తవమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు మరియు ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌లోని "డౌన్లోడ్స్ " విభాగంలో లి" ఎస్ ఆర్ డి - బ్యాక్ లాగ్ వేకెన్సీస్ నోటిఫికేషన్ ఫర్ పర్సన్స్ విత్ దిశబిలిటీస్ - 2025-26"లిను పరిశీలించవచ్చని తెలిపారు. అదనపు సమాచారం కోసం సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరేట్ ప్రాంగణం, ఏలూరు కార్యాలయాన్ని కార్యాలయ పని దినాల్లో టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్: 08812-234146 నందు సంప్రదించాలని తెలిపారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం

### జిల్లాస్థాయిలో గృహ నిర్మాణ శాఖ అధికారికి ప్రథమ స్థానం

### అధికారులకు అభినందనలు - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 14నంది పత్రిక** పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అందిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం లభించినందుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులను అభినందించారు. ఎప్పటికప్పుడు అన్ని శాఖలను సమన్వయ పరుస్తూ పిజీఆర్ఎస్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్న ఫలితంగా జిల్లా రాష్ట్రస్థాయిలో మూడోవ స్థానంలో ఉందని, ఇందుకు విశేష కృషి చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డిలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు ప్రభుత్వం జిల్లాల వారీగా వివిధ శాఖల అధికారులకు జిల్లా ర్యాంకులకు ఎంపిక చేసి వెల్లడించడం జరిగిందన్నారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లాల ప్రదర్శనను ప్రభుత్వం పలు ప్రమాణాల ఆధారంగా సమీక్షించి ఈ ఎంపికలు జరిగాయి అన్నారు. ముఖ్యంగా గ్రీవెన్స్ డేటా విశ్లేషణ, తృతీయ పక్ష ఆడిట్ (థర్డ్ పార్టీ ఆడిట్), "మీకోసం" కాల్ సెంటర్ ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ఫీడ్‌బ్యాక్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని శాఖల వారీగా అధికారులకు ర్యాంకులు ప్రకటించబడినట్లు తెలిపారు. జిల్లాలో మొదటి పది ర్యాంకులలో నిలిచిన అధికారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అందులో వరుసగా జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, భీమవరం స్టేషన్ ఆఫీసర్ ఎం.రాజ్ కుమార్, పోడూరు తహసిల్దార్ ఫాజిల్, భీమవరం తహసీల్దార్ రావి రాంబాబు, తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, భీమవరం ఇరిగేషన్ ఇంజనీర్ ప్రభాకర్ రావు, తణుకు మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, పెనుగొండ తహసిల్దార్ అనిత కుమారి, పెనుమంట్ర తహసిల్దార్ రవికుమార్, ఆకివీడు ఇరిగేషన్ జేఈ ఉన్నారు. ఈ అధికారులు పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్ణీత కాలపరిమితిలో స్పందిస్తూ, సమర్థవంతమైన పరిష్కారం అందించి ప్రజల నుంచి సానుకూల స్పందన పొందినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, మిగిలిన శాఖల అధికారులు కూడా పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో మరింత శ్రద్ధ, బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సేవలు అందించడం ప్రతి అధికారి ముఖ్య బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.

# మహానంది మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

### సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు ఎంతో కీలకం..





**మహానంది, ఏప్రిల్ 14 (నంది పత్రిక):-**మహానంది మండలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మహానంది సచివాలయంలో గ్రామసభలో తహశీల్దార్ పి.రమాదేవి పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆమె మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలో ఎంత కీలకమన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. గ్రామ ప్రత్యేకాధికారిగా నియమితులైనందుకు పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వీఆర్వో చలమయ్య,సచివాలయ సిబ్బంది,మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త, టీడీపీ నాయకుడు గంగిశెట్టి మల్లికార్జునరావు,పాటల శ్రీను ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.మరియు బుక్కాపురం మజారా పుట్టుపల్లె గ్రామంలో మండల జనసేన పార్టీ నాయకులు మారెడ్డి రామయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినుపించుకున్నారు.ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశాన్ని ప్రేమించిన గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. నేటి యువత ప్రపంచంలో తాము ఎవరికీ తక్కువ కాదనే ఆత్మవిశ్వాసంతో ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయం అంటే అధికారం మాత్రమే కాదని,అది సామాజిక మార్పుకు ఒక సాధనం అని అంబేద్కర్ నమ్మారు అని అన్నారు.ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈ రోజు సామాన్యుడు కూడా శాసనసభలకు, పార్లమెంటుకు వెళ్లగలుగుతున్నారని తెలిపారు. మరియు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు,అన్ని గ్రామ సచివాలయాల్లో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ధర్నా పోస్టర్ల విడుదల

### ధర్నాను విజయవంతం చేయండి - రాష్ట్ర ఉపాధ్యక్షులు



**బనగానపల్లె ఏప్రిల్ 14నందిపత్రిక**ఏప్రిల్ 21న పి ఆర్ టి యు ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా ను విజవంతం చేయాలని పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ పుల్లారెడ్డి తెలిపారు. మంగళవారం పి ఆర్ టి యు అవుకు మండల శాఖ అధ్యక్షుడు పసుపుల బాల మద్దిలేటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ముఖ్య అతిథిగా హాజరైన పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రామ పుల్లారెడ్డి హాజరై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు రెండు సంవత్సరాలు గడిచిన ఇంత వరకు ఎటువంటి ప్రయోజనం ఒనగూరలేదని ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన, పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు,సి పి ఎస్ రద్దు, 2003 డిస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపు, పెండింగ్ డి ఏ లు విడుదల, పాత డి ఏ బకాయిల చెల్లింపు, 2022 జులై నెల నుంచి పెండింగ్ లో వున్న ఇ ఎల్ ఎస్ అమౌంట్ క్రెడిట్ చేయాలి. అదేవిధంగా మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి. అనేక విన్నపాలు చేసిన స్పందన లేకపోవడం తో ధర్నా కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం పి ఆర్ టి యు చేపట్టిన జిల్లా స్థాయి ధర్నా కార్యక్రమం ఏప్రిల్ 21 న జిల్లా కలెక్టర్ వద్ద, 25 న రాష్ట్ర స్థాయి విజయవాడ ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అవుకు, బనగానపల్లె అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాల మద్దిలేటి, దస్తగిరి షరీఫ్ వెంకటేష్, ముకుంద రెడ్డి,హుసేన్ వలి, సుబ్రహ్మణ్య స్వామి,రఘు,రఫి మహమ్మద్ హనీఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**మంత్రాలయం , న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం లో జైభీమ్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిక్కం జానయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్ , వైసీపీ నాయకులు జక్కయ్య , మారెప్ప ,తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రామచంద్ర నగర్ లోని సీఎస్ఐ చర్చి నుండి ప్రత్యేక వాహనంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి పిల్లలు నృత్యాలు , డిజి సౌండ్ తో రాఘవేంద్ర కూడలి మీదుగా మఠం ముఖద్వారం నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఊరేగించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసి సభ వేదికపై వారు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేదలపాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. ప్రతి దళితుడిలి పుస్తకంలో ఆయనో అక్షరం భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా ఆదక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించదగిన మేధావి అంబేద్కర్ అని , అణగారిన వర్గాల హక్కుల సాధనకోసం అలుపెరుగక పోరాడిన యోధుడు చట్ట సభల్లో దళితుల స్వరాన్ని వినిపించిన అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు, అతీత శక్తి ఒకలి ఉద్యమం, సామాజిక సమానత్వం అంటరానితనం అనే మహమ్మారిని భారత సమాజం నుండి పారద్రోలడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాల నాయకులు , ఏపీ ఎమ్మార్పీఎస్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీ అంబేద్కర్ యువజన సమితి , తదితరులు పాల్గొన్నారు.

# "విద్యే మార్పుకు మార్గం" అంబేద్కర్ జయంతి వేడుకల్లో నేతల సందేశం




**పోరుమామిళ్ల ఏప్రిల్ 14 (నంది పత్రిక ):**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో మాల మహానాడు ప్రెసిడెంట్ కారు ప్రవీణ్ మరియు మండల అధ్యక్షుడు ముర బాబు పోరుమామిళ్ల లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని, ఆయన ఆలోచనలు యావత్ ప్రపంచానికి మార్గదర్శకమని కొనియాడారు. ముఖ్యంగా ఆయన ప్రబోధించిన "చదువుకో, సంఘటించు, పోరాడు" అనే నినాదం నేటి యువతకు ఎంతో ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.విద్య ద్వారానే అణగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, మహిళల అభివృద్ధినే ఒక సమాజ అభివృద్ధికి ప్రమాణంగా భావించిన అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. కులమత భేదాలు లేకుండా సౌభ్రాతృత్వంతో జీవించినప్పుడే అంబేద్కర్ కలలుగన్న నవ భారతం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే ఆ మహనీయుడికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# సమానత్వంతో కూడిన అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 14నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు నివాళులర్పించిన వారిలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ్ కుమారి, తదితర జిల్లా అధికారులు ఉన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. సంఘటితంగా ఉండటం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. డాక్టర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అసమానతలను తొలగించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత, విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటున్నామని తెలిపారు. ఉన్నత విద్య ద్వారానే వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, విశ్లేషణాత్మక విద్యతో వ్యక్తి చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. విద్యను అధిరోహించిన వారు సమాజానికి ఉపయోగపడేలా మారాలని సూచించారు. విద్య, ఐక్యత, క్రమశిక్షణ ద్వారానే సమానత్వం సాధ్యమని, కులరహిత సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. స్వతంత్ర భారత రాజ్యాంగ రూపకల్పన ద్వారా దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు."విద్య–ఐక్యత–క్రమశిక్షణ" అనే నినాదం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, విద్య ద్వారానే మన హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. పాశ్చాత్య దేశాలు సైతం అంబేద్కర్ జయంతిని "డాక్టర్ అంబేద్కర్ డే ఆఫ్ ఈక్వాలిటీ"గా గుర్తించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. సామాజిక స్వేచ్ఛ లేకుండా చట్టపరమైన స్వేచ్ఛలకు ప్రాధాన్యత ఉండదని స్పష్టం చేశారు. అంబేద్కర్ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని, దేశంలోని అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్తుతిస్తూ పాటల గీతాలాపన ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ముందుగా భీమవరం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ మరియు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి. శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ కుమారి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, డిఆర్డిఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, బీసీ సంక్షేమ అధికారి ఏవి సూరిబాబు, జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, ఎల్ డి ఎం ఏ.నాగేంద్ర ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. పిచ్చయ్య, ఐ సి డి ఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, డివిఎంసి సభ్యులు, దళిత సంఘ నాయకులు, విద్యార్థులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



# హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 14, నంది పత్రిక** ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ కృష్ణాపురం గ్రామంలో ఈనెల 11వ తేదీ రాత్రి ఆస్తికోసం గుర్రం దేవ భక్తుడు ను హత్యచేసిన కేసులోనీ ముద్దాయిలు గుర్రం విజయ రాజు (నల్లోడు)34, గుర్రం సుధారాణి (22) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎఎస్పి జావళి అల్ఫోన్సా తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ డీఎస్పీ కార్యాలయంలో హత్యకేసులోని ముద్దాయిలను కనబరిచి, ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ఆళ్లగడ్డ రూరల్ సి ఐ బీవీ రమణ, రూరల్ ఎస్ఐ యువి వర ప్రసాద్ ఆద్వర్యంలో కేసు విచారణ చేపట్టామన్నారు. ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ కృష్ణాపురం గ్రామంలో గుర్రం దేవ భక్తుడు, గుర్రం ఆనంద్, గుర్రం విజయరాజు, గుర్రం యదార్ధ , గుర్రం రాజారావుల ఉమ్మడి ఆస్తి 08 ఎకరాల పంచుకొనే విషయములో జరిగిన గొడవలో గుర్రం విజయరాజు రోకలిబడేతో తన అన్న దేవభక్తుడు ను తలపై కొట్టి రక్తగాయం చేయగా ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా దేవభక్తుడు చనిపోయాడన్నారు. మృతుని భార్య గుర్రం జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చెపట్టామన్నారు. ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్కాడ్ ద్వారా నేర స్థలంలో ఆధారాలు సేకరించడం జరిగిందన్నారు. సి ఐ రమణ తాను సేకరించిన సాంకేతిక ఆధారాలతో పోలీస్ సిబ్బందిని రెండు బృందాలుగా చేసి విచారణ చేపట్టి 14వ తేదీ మంగళవారం ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సి ఐ బీవీ రమణ, ఎస్ ఐ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 14నంది పత్రిక** ప్రపంచ మేధావి దళిత బహుజనులు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని ప్రపంచ దేశాలతో కీర్తించబడిన అత్యంత ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి భారతీయునికి సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అధ్యాపకులు డాక్టర్ సి. గంగన్న, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ అన్నమ్మ, దళిత సంఘాల నాయకులు దశమి ప్రసాద్, కేపీ ఓబులేసు, జె ఎ సి కన్వీనర్ బీరువాల భాష, రాష్ట్ర బత్రాజుల సంఘం అధ్యక్షుడు వరప్రసాద్ తెలిపారు. మంగళవారం బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పట్టణ తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ పి.కిషోర్, పట్టణ ఎస్ ఐ చిన్నపిరయ్య పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం అక్కడి నుండి సంత మార్కెట్ పాత బస్టాండు టీబి రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా పలు దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి భారతీయుడి ఆత్మీయుడు అంటూ కొనియాడారు. అలాగే ఇప్పుడు దేశలో మతం, కులం పేరుతో జరుగుతున్న అరాచకాల పైన అందరం కలిసి పోరాడాలన్నారు. దేశ సంపద కొంత మంది చేతుల్లోనే ఉందనీ, ఇలాంటి దశలో వున్న మనం భారత రాజ్యాంగాన్నికాపాడుకోవడానికి అందరు కలిసి కట్టుగా మహోత్తర పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చింతల ఓబులమ్మ, పంబ సునీల్ కుమార్ , గుర్రం రాజేష్ , గౌస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు నేరేళ్ల కల్యాణ్, నెగల జాన్ , కుంధవరం మునయ్య, చంద్రశేఖర్,ఎద్దుల సుదీర్ పాల్, డాక్టర్ వెస్లీ, మరియదాసు, చింతల శేఖర్ ముక్తార్ బాషా , లక్ష్మీపతి, డాలు రత్నమయ్య, రాజారావు, పెన్నాశీ సుధాకర్,నెగల యేసు, పక్రుద్దిన్, మన్యం ప్రసాద్, ఫోటో శేఖర్ శాస్త్రి,రాజు మాజీ సర్పంచ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డా.బి.ఆర్. అంబేద్కర్

## సమాజంలో కుల వివక్షను పారద్రోలేందుకు కృషిచేశారు...అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయం డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరు,బ్యూరో చీఫ్ ఏప్రిల్, 14 నంది పత్రిక** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి దిక్సూచి వంటి భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక కలెక్టరేట్లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల వివక్షలపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భారతరత్న డా. అంబేద్కర్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలన్నారు. పేదరిక నిర్మూలన, సామజికాభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని నమ్మిన వ్యక్తి డా. బి.ఆర్ అంబేద్కర్ అని , విద్య విలువను ప్రతీ ఒక్కరికీ తెలియజేసి, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. న్యాయ కోవిదుడుగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా, సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలు అమోఘమన్నారు. అత్యంత సామాన్య కుటుంబంలో పుట్టి, అనేక అవమానాలు, వివక్షను ఎదుర్కొంటూ అత్యున్నత స్థాయికి చేరిన బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం తరతరాలకూ స్ఫూర్తిదాయకమన్నారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని, సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలు రూపొందించడంతో పాటు సర్వమానవ సమానత్వానికి కృషిచేసిన కారణజన్ముడు అంబేద్కర్ అని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు మనమందరం కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.



# నరసాపురం పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు ప్రత్యేక చర్యలు:





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 14నంది పత్రిక** పట్టణంలో నెలకొన్న చెత్త నిర్వహణ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించామని, త్వరలోనే స్పష్టమైన ఫలితాలు కనిపిస్తాయని ఆమె పేర్కొన్నారు. మంగళవారం నరసాపురం రుస్తుంబాద శివారు మండవారి గరువు ప్రాంతంలో ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి స్థలాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించేందుకు అధికారులు వివరాలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్య సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని గుర్తించి, నిర్దేశిత విధానాల ప్రకారం పనులు వేగవంతం చేయాలని సూచించారు. మండవారి గరువులో డంపింగ్ యార్డ్ కోసం ఏర్పాటు చేసిన రహదారిని కూడా పరిశీలించారు. అనంతరం పట్టణంలోని టైలర్ హై స్కూల్ మరియు వలందర రేవు సమీప ప్రాంతాల్లో వీధుల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. ఇంటి చెత్తను రోడ్లపై పడేయడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే వీధుల్లోని చెత్తను తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజూ డోర్ టు డోర్ చెత్త సేకరణను కచ్చితంగా అమలు చేయాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే ఏటిగట్టు డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని కూడా పరిశీలించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, నరసాపురం పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తగిన స్థలాల పరిశీలన పూర్తవుతోందని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుని అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ఐతం సత్యనారాయణ, టిపిఓ వెంకటరమణ, మండల సర్వే అధికారి ధనరాజు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు....

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



**మంత్రాలయం ,న్యూస్) :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై .బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం దళిత సంఘాల , ప్రజాసంఘాలు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్. బి.ఆర్ అంబెద్కర్ 135వ జయంతి వేడుకలకు వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి తో కలిసి విచ్చేశారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళిత సంఘాలు ప్రజా సంఘాల్లో శాలువా కప్పి పూల మాలలు వేసి సన్మానించారు. వారితోపాటు మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి హనుమన్న , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర ఎంపీటీసీ వెంకటేష్ శెట్టి వైఎస్సార్ సీపీ నాయకులు బొంబాయి శివ దళిత సంఘాలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యతోనే మనిషి తలరాత మారుతుంది: గుజ్జుల గౌరీశ్వర నాయుడు.

**నందికొట్కూరు ఏప్రిల్ 14( నంది పత్రిక)** విద్య ఒకటే మనిషి తలరాతన మార్చగలదని మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గాన్ని ఆచరించి ముందుకు సాగాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు పేర్కొన్నారు.



మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణ కల్పించే గొప్ప కవచమని అలాంటి రాజ్యాంగాన్ని రచించిన కృషివలుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ, వాల్మీకి బోయ సంఘం నాయకులు, కార్యకర్తలు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com